ప్రజాశక్తి
మంగళవారం 9 ఏప్రిల్ 2024
8 పేజీలు





తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

సేకరణ 28 శాతమే ...

- ధాన్యం కొనుగోళ్లలో ఈసారీ అదే నిర్లక్ష్యం
- లాక్ష్యాన్ని నిర్ధేశంలోనే లోపం
- ఉత్పత్తి 6.87 లక్షల టన్నులు



పిఠాపురం మండలం రాపర్తి రోడ్డులో ధాన్యాన్ని అరబెడుతున్న రైతులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

రైతుల పక్షపాతి అని చెప్పుకుంటున్న ప్రభుత్వం వారి సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోంది. ధాన్యం కొనుగోళ్లలో దళారీ వ్యవస్థను ప్రోత్సహించేలా ప్రవర్తిస్తుంది. తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు రైతులే అమ్ముకునేలా సేకరణ లాక్ష్యాన్ని నిర్ధేశించడమే ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. కాకినాడ జిల్లాలో ఈ ఏడాది రబీలో 1.63 లక్షల ఎకరాల్లో రైతులు వరిని సాగు చేపట్టగా 6.87 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందులో రైతులు సొంత అవసరాలకు పోగా 6.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అమ్మకానికి మార్కెట్‌కు వస్తుంది. ఇప్పటికే జిల్లాలో పది రోజుల నుంచి ముమ్మరంగా వరి కోతలు జరుగుతున్నాయి. గండేపల్లి, జగ్గంపేట, పిఠాపురం, గొల్లప్రోలు, కాజులూరు, కరప తదితర మండలాల్లో కోతలు 30 శాతానికి పైగా పూర్తి అయ్యాయి. ప్రభుత్వం 214 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించడానికి సిద్ధపడింది. ఈనెల 4న పెదపూడి మండలం జి.మామిడాడలో కొనుగోలును జిల్లా జాయింట్ కలెక్టర్ రామసుందర్ రెడ్డి ప్రారంభించారు. తేమ శాతం 17, వ్యర్థాలు, మట్టి, రాళ్లు, చెత్త వంటివి ఒక శాతం మించకుండా, చెడిపోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం 5 శాతం మించకుండా, పరిపక్వత కాని, ముడుచు కుపోయిన, వంకర తిరిగిన ధాన్యం 3 శాతం మించకుండా, ఎ-గ్రేడ్ ధాన్యంలో తక్కువ రకం ధాన్యం 6 శాతం మించకుండా ఉండాలనే నిబంధన విధించారు. ఈ ప్రమాణాల్లో ఉన్న ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు ఆర్బీకేల వద్ద కొనుగోలు చేస్తారు. సాధారణ రకం (75 కేజీ లకు) రూ.1,637, గ్రేడ్-ఎ రకం (75 కేజీలకు) రూ.1,652 చొప్పున కనీస మద్దతు ధర చెల్లిస్తారు.

కొనుగోలులో నిర్లక్ష్యం

ధాన్యం సేకరణకు లక్ష్యాన్ని నిర్దేశించుకోవడంలో అధికారులు ఆదిలోనే నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. మొత్తం ఉత్పత్తి కానున్న ధాన్యంలో కేవలం 28 శాతం అంటే 1.92 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. దీంతో రైతులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెబుతున్నా ఆచరణలో మాత్రం అరకొర సేకరణ మాత్రమే జరుగుతుందంటూ రైతులు మండిపడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో దళారులకు తక్కువ ధరకే ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో కోతలు ఊపందుకున్నాయి. ప్రైవేటు వ్యాపారస్తులు తప్ప ప్రభుత్వం నుంచి కొనుగోలు చేసే నాథుడు కనిపించడం లేదు. జగ్గంపేట మండలంలో 2,900 ఎకరాల్లో రబీ సాగు చేయగా ఇప్పటివరకు 350 ఎకరాల్లో కోతల పూర్తయ్యాయి. ఈ విస్తీర్ణంలో ధాన్యాన్ని ఇప్పటికే రైతులు ప్రైవేట్ వ్యాపారస్తులకు అమ్ముకోవాల్సి వచ్చింది. గండేపల్లి మండలంలో 50 శాతానికి పైగా కోతలు పూర్తయ్యాయి. ఇక్కడ కూడా అదే పరిస్థితి నెలకొంది. పిఠాపురం మండలం ఫకీరుద్దీన్ పాలెం లో ఎం.సాయిబాబా రెండు ఎకరాల్లో సన్నాలు రకం పండించగా ప్రభుత్వం నుంచి కొనుగోలుదారులు ఎవరూ రాలేదని తెలిపారు. గత వారం రోజులుగా ధాన్యాన్ని ఆరబెడుతున్నామని చెప్పారు. ప్రైవేటు వ్యాపారులకే అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. ఇదే గ్రామానికి చెందిన మలిరెడ్డి నారాయణరావు, రంగనాథం రాంబాబు, ఉలవకాయల దుర్గారావు 2లో..

7వ రోజుకు పేపరు మిల్లు కార్మికుల సమ్మె


12న కార్మిక శాఖ ఆధ్వర్యంలో జాయింట్ మీటింగ్

లేఖలు పంపిన కార్మిక శాఖ జాయింట్ కమిషనర్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఎపి పేపరు మిల్లులో కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం నాటికి ఏడో రోజుకు చేరింది. యాజమాన్యం స్పందించకపోవడంతో మిల్లు లోపల కార్మికుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కార్మికులతో మా ట్లాడిన అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. 12న కార్మిక శాఖ ఆధ్వర్యంలో జాయింట్ మీటింగ్ జరుగనుందని తెలిపారు. ఈ మేరకు కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ కార్మిక సంఘాలకు లేఖ పంపించినట్లు తెలిపారు. పరిశ్రమలో పాత వేతన ఒప్పందం 2020 జూన్30తో ముగిసిందన్నారు. నాలుగేళ్లు దాటినా నూతన వేతన ఒప్పందం చేయలేదన్నారు. దీంతో మిల్లులోని 11 గుర్తింపు కార్మిక సంఘాలు ఐక్య పోరాటం చేపట్టాయని తెలిపారు. అసత్య ప్రచారాలు, బెదిరింపులను ఆపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యాజమాన్య నిర్లక్ష్య వైఖరి కారణంగానే కార్మికులు సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. కార్మిక సంఘ గుర్తింపు ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవడం, న్యాయమైన కార్మికుల వేతన ఒప్పందాన్ని ఆలస్యం చేయడం వంటి చట్టవ్యతిరేక చర్యలకు యాజమాన్యం పాల్పడిందన్నారు. పరిశ్రమలో ఉన్న 11 గుర్తింపు సంఘాలు ఫిబ్రవరి 26న యాజమాన్యానికి సమ్మె నోటీస్ ఇచ్చాయన్నారు. దీనిపై జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఏలూరు వారు యాజమాన్యానికి, కార్మిక సంఘాల ప్రతినిధులకు ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. వారంరోజుల్లో చర్చలకు పిలుస్తామని నాడు యాజమాన్యం హామీ ఇచ్చిందన్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు మార్చి 6న యూనియన్ నాయకులు యాజమాన్యానికి వేతన ఒప్పందానికి సంబంధించి డిమాండ్లను అందించారన్నారు. అనంతరం రెండు సార్లు యాజమాన్యం చర్చలకు పిలిచి వేతన ఒప్పందం చేయబోమని చెప్పిందన్నారు దీంతో కార్మికులు మళ్లీ జెసిఎల్‌ను ఆశ్రయించారన్నారు. దీంతో ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు. వేతన ఒప్పందం చేసుకోవాలని జెసిఎల్ యాజమాన్యానికి సూచించిందన్నారు. దీంతో సమావేశం నుంచి యాజమాన్యం వాకౌట్ చేసిందన్నారు. గత్యంతరం లేని స్థితిలో కార్మికులు సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. కోవిడ్ కాలంలోనూ ప్రాణాలకు తెగించి కార్మికులు పనిచేసి పరిశ్రమను లాభాల బాటలో నడిపించారన్నారు. అలాంటి కార్మికులకు అన్యాయం చేయడం తగదన్నారు. కార్మిక హక్కులను అణచి వేయడానికి యాజమాన్యం రూ.కోట్లు ఖర్చు పెట్టి కోర్టులు చుట్టూ తిరుగుతోందన్నారు. జీతాలు పెంచాలని కోరుతుంటే లాకౌట్ చేస్తాం అంటూ బెదిరింపులకు దిగుతోందన్నారు. కార్మికుల శ్రమతో రోజుకు రెండు కోట్ల లాభాలను ఆర్జిస్తున్నా వేతనాల వద్దకు వచ్చేసరికి నష్టాలంటూ డ్రామాలాడుతుందన్నారు. బెదిరింపులు, అణిచివేతలు ఆపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. వెంటనే వేతన ఒప్పందం చేయాలన్నారు.

కార్టూ'నిజం'



ఎపి ఇఎపిసెట్‌కు 3,05,754 మంది దరఖాస్తు

ప్రజాశక్తి - కాకినాడ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో జెఎన్‌టియుకె ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఎపి ఇఎపి సెట్) -2024కు ఇప్పటివరకు 3,05,754 మంది దరఖాస్తు చేసుకున్నారని సెట్ ఛైర్మన్, ఉపకులపతి జివిఆర్.ప్రసాదరాజు తెలిపారు. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి 2,35,417 మంది దరఖాస్తు చేసుకోగా అగ్రికల్చర్, ఫార్మశీ విభాగాలకు 69,445మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. రెండు విభాగాలకు 892 మంది దరఖాస్తు చేసుకోగా మొత్తం 3,05, 754మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇఎపిసెట్‌ను షెడ్యూల్ ప్రకారం నిర్వహించేందుకు తగిన చర్యలు చేపడుతున్నామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 47, హైదరాబాద్‌లోని ఎల్బీ నగర్, సికింద్రాబాద్‌లో రెండు సెంటర్లు మొత్తం 49 రీజినల్ సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. https://cets.apsche.ap.gov.in లింక్ ద్వారా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎపిఇఎపి సెట్ కన్వీనర్, ఇన్‌ఛార్జి డిఎపి ప్రొఫెసర్ కె.వెంకటరెడ్డి మాట్లాడుతూ అగ్రికల్చర్, ఫార్మశీ విభాగాలకు మే 16 నుంచి 17వరకూ, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి మే 18 నంచి 22 వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 15లోగా, రూ.500 అపరాధ రుసుంతో ఏప్రిల్ 30లోగా, రూ.1000 అపరాధ రుసుంతో మే 5లోగా, రూ.5వేల అపరాధ రుసుంతో మే 10లోగా, రూ.10వేలు అపరాధ రుసుంతో మే 12లోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులో ఏదైనా తప్పుగా పూరించినట్లయితే కేటగిరీ-1కి సంబంధించి అభ్యర్థులు హెల్ప్ లైన్ సెంటర్‌ను సంప్రదించి సంబంధిత ధృవపత్రాలను ఎపిఇఎపిసెట్‌కు మెయిల్ చేసి సవరించుకోవచ్చునన్నారు. కేటగిరీ-2కి సంబంధించి మే 4వ తేదీ నుంచి మే 6 వరకు సవరించుకోవచ్చునని, మే 7వ తేదీ నుంచి హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ పెట్టుకోవచ్చున్నారు. విద్యార్థులకు ఎటువంటి సందేహాలున్నా https://cets.apsche.ap.gov.in వెబ్‌సెట్ ద్వారా గాని, 0884-2359599, 0884 2342499 ఫోన్ నెంబర్లలో గాని, helpdeskapeapcet@apsche.org మెయిల్ ఐడి ద్వారా సంప్రదించొచ్చున్నారు.



ఇఎపి సెట్ చైర్మన్ ప్రసాదరాజు

జిల్లా ప్రజలకు కలెక్టర్ ఉగాది శుభాకాంక్షలు

ప్రజాశక్తి రాజమహేంద్రవరం రూరల్



జిల్లా ప్రజలకు కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు వారు జరుపుకునే తొలి పండుగ ఉగాది అని పేర్కొన్నారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో ప్రతీ ఒక్కరి కుటుంబాల్లో ఆనందం, ఆరోగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. జిల్లాను అభివృద్ధి, ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో ప్రజలు, యువత స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఈ ఏడాది జరుగుతున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఏప్రిల్ 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఎన్ని కలను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలాన్నారు.

తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వేసవిలో ఎటువంటి తాగు నీరు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్‌రెడ్డి వెలగపూడి సచివాలయం నుంచి కలెక్టర్లతో తాగునీరు సరఫరా, ఉపాధి హామీ పనులు, విద్యుత్ సరఫరా అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ మాధవీలత, జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత జిల్లా ప్రగతిని వివరించారు. వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ముందస్తు చర్యలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని తీసుకున్నామన్నారు. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని రాష్ట్ర విపత్తుల నివారణ సంస్థ హెచ్చరికలు జారీ నేపథ్యంలో అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, తాగునీటి సరఫరాకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ఉండేందుకు క్షేత్ర స్థాయిలో ఆదేశాలను ఇచ్చినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి సరఫరా నిమిత్తం విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో రూ.6.86 కోట్లతో 948 పనులు చేపట్టామన్నారు.

ఉపాధి హామీ పథకం కింద 2024-25 ఏడాదికి 30 లక్షల పని దినాలు లక్ష్యం నిర్దేశించారన్నారు. ఈనెలలో ఇప్పటి వరకు 19,900 మేర లక్ష్యాలను సాధించామన్నారు. అమృత్ సరోవర్ కింద 198 పనులను ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఫార్మ్ పాంట్ కింద 1800 లక్ష్యం కు గాను ఇప్పటి వరకు 255 పనులను మంజూరు చేసినట్లు తెలిపారు. రూఫ్ టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ కింద 110 లక్ష్యం లో 75 మంజూరు చేశామన్నారు. విద్యుత్ సరఫరాలో ఆటంకాలు లేకుండా అత్యవసర సేవల కోసం అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లను సిద్ధం చేసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కి ఫిర్యాదు చేయడంపై ప్రజలకి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ డి.బాలశంకర్‌రావు, డ్వామా పీడీ ఎ.ముఖలింగం, ఆర్‌ఎంసి ఎస్ఇ జి.సాంబశివరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, ఇరిగేషన్ డిఈ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

వేసవి నేపథ్యంలో సచివాలయాల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేశామని ఎంపిడిఒ జెడివి.ప్రసాద్ తెలిపారు. మండలంలో ప్రభుత్వ చలివేంద్రాలతో పాటు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు పలు గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేశాయన్నారు. మండలంలోని ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామాల్లో సంచరిస్తూ పని ప్రదేశాల్లో ప్రజలకు ఓఆర్ఎస్ ద్రావణాన్ని పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశాలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు.

సమస్యలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతానని జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్ అన్నారు. పట్టణంలోని 16వ వార్డు గాంధీనగర్‌లో టిడిపి, జనసేన నాయకులతో కలిసి ఆయన సోమవారం ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరినీ పలుకరిస్తూ సమస్యలను తెలుసుకుంటూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. గోదావరి జలాలను అందించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కొమ్మిన వెంకటేశ్వరరావు, రంగా రమేష్, నీలం రామారావు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తకు చందన ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కడియం

మండలంలోని మాధవరాయుడు పాలెం గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త సంగీత గంగాధర్‌రావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర గ్రీనరీ, బ్యూటిఫికేషన్ ఛైర్మన్ చందన నాగేశ్వర్ సోమవారం పరామర్శించారు. గంగాధర్ ఆరోగ్యంపై ఆరా తీశారు. అనంతరం ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సంగీత వెంకటేశ్వరరావు, సింగన శివరామ్, సింగన సురేష్, బలుసు అనిల్ కుమార్, ఉండమట్ల శ్రీనివాస్, సింగన సూరిబాబు, ఉండమట్ల దుర్గారావు, గుర్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'మర్రి' సేవలు స్ఫూర్తి దాయకం

కడియం : జనసేన పార్టీ నాయకుడు మర్రి శంకర్ చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కడియం దేవి చౌక్ సెంటర్లో మర్రి శంకర్ టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎంపిపి ప్రారంభించి మాట్లాడారు. శంకర్ పన్నెండు ఏళ్లుగా తన మిత్రులతో కలిసి వేసవిలో ప్రతి ఏటా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం అందరికీ మజ్జిగ, రస్నా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెఎస్‌పి మండల అధ్యక్షులు ముద్రగడ జమ్మి, టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి నాని, కడియపులంక సర్పంచ్ రాంజీ, చిలుకూరి నాగేశ్వరరావు, కళ్యాణం సూరిబాబు, తమ్మిశెట్టి ప్రసాద్, గ్రీన్ ల్యాండ్ బాబి, మర్రి సుబ్రహ్మణ్యం, చల్లా అంజిబాబు, వడ్డీ దుర్గారావు, అడబాల రాజు, చలపతి పాల్గొన్నారు.

పలువురిని కలిసిన గూడూరి

కడియం : వైసిపి రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ కడియం మండలం దుళ్లలో పలువురు నాయకులను సోమవారం కలిశారు. సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, ఉప సర్పంచ్ తోకల శ్రీనివాస్‌ల ఇంటికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. పలువురు నాయకులను సర్పంచ్ పట్టియ్య స్థానిక నాయకులను ఆయనకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా గూడూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనపై నమ్మకం ఉంచి ఎంపీ సీటును కేటాయించారన్నారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, అందరికీ అందుబాటులో ఉండి సేవలందిస్తానని గూడూరి హామీ ఇచ్చారు. తొలుత డాక్టర్ గూడూరికి శాలువాలు కప్పి, పూల మొక్కలు అందించి ఘనంగా సత్కరించారు. ఆయన వెంట మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఈలి గోపాలం తదితరులున్నారు.

సేకరణ 28 శాతమే...

(మొదటి పేజీ తరువాయి)

తదితరులు నాలుగు రోజులు క్రితమే కోతలు పూర్తిచేసినా ప్రభుత్వ కొనుగోలు సిబ్బంది ఎవరూ రాలేదని, వారికోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రారంభమై ఐదు రోజులు కావస్తున్నా ఇప్పటివరకు కేవలం రూ.4.22లక్షల విలువైన 19 టన్నులు మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేశారు.

వైసిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలోని 39వ వార్డులో పలువురు వైసిపిలో చేరారు. వీరికి వైసిపి అర్బన్ నియోజకవర్గ అభ్యర్థి, ఎంపీ మార్గాని భరత్ రామ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ నగరంలో అభివృద్ధి శరవేగంతో పరుగులు పెడుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం ఆగకుండా కొనసాగాలంటే వైసిపి అధికారంలోకి రావాల్సిందన్నారు. ఓట్ల కోసం ప్రతిపక్ష నేత చంద్రబాబు పచ్చి అబద్ధాలు, బూటకపు హామీలు ఇస్తున్నారని, ఆ హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని పిలుపునిచ్చారు. నగరంలో బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్, రౌడీ షీటర్స్ తదితర సంఘ విద్రోహక శక్తులను టిడిపి నేతలు పెంచి పోషిస్తున్నారని దుయ్యబట్టారు. గత ఎన్నికల్లో ఎంఎల్ఎగా నెగ్గిన ఆదిరెడ్డి భవాని నగర అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. గత 16 సంవత్సరాలుగా మేయర్, ఎంఎల్‌సి, ఎంఎల్ఎలుగా ఉన్న ఆదిరెడ్డి కుటుంబం రాజమహేంద్రవరం నగరానికి ఏమి చేస్తారని ప్రశ్నించారు. నేడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి ప్రజల వద్దకు వస్తున్నారని ప్రశ్నించారు.

ఇంటింటా ఆదిరెడ్డి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం అర్బన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాసు నగరంలోని 44వ వార్డులో ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి తనయుడు దగ్గుబాటి హితేష్ చెంచురామ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కంటిపూడి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు పాలవలస వీరభద్రం, జవ్వాది మురళి పర్యవేక్షణలో బిజెపి ఒబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కురగంటి సతీష్ తదితరులతో కలిసి ఆయన పర్యటించారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ కూటమి గెలిస్తేనే రాష్ట్రంలో సుపరి పాలన సాధ్యమని, చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. జగన్ పాలన అంతా మాయేనని అన్నారు. వైకాపా నగరంలో టూరిజాన్ని నిర్లక్ష్యం చేసిందని, దక్షిణ కాశీగా పిలువబడే మన నగరంలోని వనరులను వినియోగించి టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాలవలస బ్రహ్మాజీ, వంజరపు శంకర్, సత్తిబాబు, శ్యామ్, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

ప్రజాశక్తి - దేవరపల్లి రూరల్

వేసవి నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని ఎంఇఒలు ఎం.తిరుమలదాసు, కెఆర్ఎస్ఎస్‌వి. అప్పారావు హెచ్ఎంలకు సూచించారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వేసవి నేపథ్యంలో విద్యార్థులకు మంచినీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఎటువంటి ఆరోగ్య సమస్యలు రాకుండా చూడాలని సూచించారు. పరీక్షలను సక్రమంగా రాసేలా చూడాలన్నారు. 10న రాష్ట్ర స్థాయిలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 3,4, 5 తరగతులకు టోఫెల్ ప్రైమరీ పరీక్షలు, 12న ఉన్నత పాఠశాలలో 6 నుంచి 9 తరగతుల వారికి టోఫెల్ జూనియర్ పరీక్షలు జరుగుతాయన్నారు. దానికి తగిన ఏర్పాట్లు చేశామన్నారు. వేసవి సెలవుల్లో పాఠశాలలను నిర్వహించరాదన్నారు. నాడు-నేడు పనులు పెండింగ్ లేకుండా వెంటనే పూర్తి చేయాలని సూచించారు.

30లోగా పన్ను చెల్లిస్తే రాయితీ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటిపన్ను, ఖాళీస్థలము పన్ను రెండు వాయిదాలు ఏక మొత్తముగా ఈ నెల 30లోగా చెల్లిస్తే 5శాతం రాయితీని ఇస్తామని కమిషనర్ కె.దినేష్‌కుమార్ తెలిపారు. ఈ మేకు ఆయన సోమవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. ఆస్తిపన్ను చెల్లింపులు చెక్కు / డిడి ద్వారా లేదా www.cdma.ap.gov.in వెబ్‌సైట్‌లో చేయొచ్చున్నారు. ఆస్తిపన్ను చెల్లింపుదారుల సౌకర్యార్థం నగరపాలక సంస్థ కార్యాలయంలో అదనపు కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని పన్ను చెల్లింపు దారులు వినియోగించుకోవాలని సూచించారు.

భావోద్వేగ మేధస్సుపై అతిథి ఉపన్యాసం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో వాణిజ్య, నిర్వహణ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో భావోద్వేగ మేధస్సు అనే అంశంపై సోమవారం అతిథి ఉపన్యాసం జరిగింది. తమిళనాడు కేంద్ర విశ్వవిద్యాలయ నిర్వహణ శాస్త్ర ఆచార్యులు ఎ.చంద్రమోహన్ విద్యార్థులకు అతిథి ఉపన్యాసం ఇచ్చారు. ౦ భావోద్వేగ నియంత్రణ విధానం, భావోద్వేగ మేధస్సు ఆవశ్యకత, తదితర అంశాలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రామచంద్ర మాట్లాడారు. వ్యక్తిగత, వృత్తిపరమైన పురోగతికి భావోద్వేగ నియంత్రణ చాలా అవసరమన్నారు. విద్యార్థులు భావోద్వేగ మేధస్సును కలిగి ఉండాలని సూచించారు. కళాశాల బందం ఆచార్య చంద్రమోహన్ ౦ సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య నిర్వహణ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పివివి.సత్యనారాయణ, ఐక్యూఎసి. సమన్వయ కర్త డాక్టర్ ఎ.వి.అన్నపూర్ణ, అకాడమిక్ సెల్ సమన్వయ కర్త డాక్టర్ సంజీవ్, వాణిజ్య నిర్వహణ శాస్త్ర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వృద్ధులతో మాట్లాడుతున్న ప్రత్యూషకుమారి

గౌతమి జీవ కారుణ్య సంఘంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూషకుమారి ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ సమయానికి ఆహారం తీసుకుంటూ క్రమం తప్పకుండా మందులు వాడాలని తెలిపారు. వేసవి కాలంలో ఎక్కువగా మంచి నీరు తాగాలన్నారు. రక్తపోటు, మధుమేహం, హిమోగ్లోబిన్, మొదలగు వైద్య పరీక్షలు వైద్య సిబ్బంది నిర్వహించి మందులు అందజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్యానెల్ లాయర్ జి.దేవిభవాని, పారా లీగల్ వాలంటీర్ వై.వెంకటేశ్వరరావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు. దాదాపు వంద మంది వృద్ధులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

పలు కుటుంబాలకు బత్తుల పరామర్శ

ప్రజాశక్తి - సీతానగరం రూరల్

సీతానగరం మండలంలో జనసేన పార్టీ మహిళా సాధికార కమిటీ, 'నా సేన కోసం నా వంతు' కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పలు కుటుంబాలను సోమవారం పరామర్శించారు. సీతానగరం గ్రామంలో దొమ్మేటి ఎస్.కుమార్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. విషయం తెలుసుకుని భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం చెప్పారు. రాపాక గ్రామంలో సుందరపల్లి రవణమ్మ ఇటీవల మతి చెందారు. రవణమ్మ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆమె వెంట జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పెన్షన్ భిక్ష కాదు హక్కు

ప్రజాశక్తి - నల్లజర్ల

పెన్షన్ భిక్ష కాదు హక్కు అని పెన్షనర్ల సంఘం మండల అధ్యక్షుడు ఐవి.సత్యం అన్నారు. సోమవారం నల్లజర్లలోని, స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో సకారా జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకరా వల్లే పెన్షన్లు అందుతున్నాయన్నారు. మండలంలో సీనియర్ పెన్షనర్ కొణతం లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా కేకను కట్ చేసి పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఐడివి. అప్పారావు, యేసు రత్నం, అసోసియేట్ అధ్యక్షులు ఇ.ప్రసాద్, బాలయ్య, ఎన్.ప్రతాప్, నరసయ్య, ప్రభుదాసు, కెజెడివి.ప్రసాద్. నాగేశ్వరరావు, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

డ్రీమ్స్‌లో ఘనంగా ఉగాది వేడుకలు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

డ్రీమ్ స్కూల్లో సోమవారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఉగాది వేడుకలు జరిగాయి. విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు సందడి చేశారు. అష్టావధాన పంచాంగ శ్రవణ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినిలు స్వయంగా ఉగాది పచ్చడి తయారు చేశారు. అనంతరం విద్యార్థులు ఉగాది పచ్చడి విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఛైర్మన్ అంగర రమేష్, ప్రిన్సిపల్స్ వి.సంధ్యాకుమారి, ఎన్.దీపిక, జి.విమలారోజీ, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



వినీషాను అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్

జిట్స్ ఛాంపియన్‌షిప్‌లో వినీష ప్రతిభ

ప్రజాశక్తి-అమలాపురం

యుపిలోని లక్నోలో ఈ నెల 2వ తేదీ వరకు జరిగిన జూనియర్ జిట్స్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో స్థానిక సహస్ర ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థిని చెల్లుబోయిన వినీషా సుసత్య అండర్ 16లో తృతీయ స్థానంతో కాంస్య పతకం సాధించింది. వినీషను డైరెక్టర్ ఆర్.వేణుగోపాల్ రావు, ప్రిన్సిపల్ గౌస్య బేగం అభినందించారు.

మేదర్ల సమస్యలు పరిష్కరిస్తా : సుభాష్

ప్రజాశక్తి-రామచంద్రపురం

మేదర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సోమవారం ఆయన పట్టణంలోని మేదర్ల సంఘం యూనియన్ నాయకులను కలిసి మద్దతు కోరారు. ఇక్కడ మహిళలకు, యువకులకు, సూపర్ సిక్స్ పథకాలు వివరించి కరపత్రాలను అందజేశారు.



చెక్కును అందజేస్తున్న బ్రహ్మాజీ, బుచ్చి రామారావు

విద్యార్థినికి రూ.50 వేల సాయం

కపిలేశ్వరపురం రూరల్ : మండలంలోని టేకికి ఫిజియోథెరపీ చదువుతున్న విద్యార్థినికి రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. టేకి గ్రామానికి చెందిన లంకలపల్లి దేవికి ఈ ఏడాది కళాశాల ఫీజుల నిమిత్తం కాకతీయ గ్రూప్ ఛైర్మన్ కమ్మ బ్రహ్మాజీ తరఫున ఆ విద్యార్థినికి నెక్కంటి బుచ్చి రామారావు, కమ్మ ఆనందరావు ఆధ్వర్యంలో రూ.50 వేలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వంక రామారావు, శ్రీనివాస్, కృష్ణారావు, మురళి పాల్గొన్నారు.

పాఠశాలలో ఉగాది పండుగ సంబరాలు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక సంగమేశ్వర కాలనీలోని మండల పరిషత్ పాఠశాలలో క్రోధి నామ సంవత్సర ఉగాది సంబరాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ముత్యాల మాణిక్యాంబ, చిట్టూరి వెంకట శ్రీధర్ ఆధ్వర్యంలో వీటిని నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు తెలుగుదనం ఉట్టిపడేలా చీరకట్టు, పంచెకట్టుతో అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ సంవత్సరం ఉగాది నుంచి నూతన సంవత్సరం శ్రీ క్రోధి నామ సంవత్సరం ప్రారంభం కాబోతోంది. జీవితంలో కష్టాల, సుఖాలు మరియు బాధలు ఉంటాయి. ఈ ఉగాది మీ జీవితంలో సుఖ సంతోషాలు మరియు సంపద, ఆరోగ్యం ఆయుష్యు అందివ్వడానికి ఉగాది పండుగ జరుపుకుంటారు. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సభ్యులకు శ్రీ క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య కమిటీ చైర్ పర్సన్ క్రాంతి, తల్లిదండ్రులు, గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పి.శేషారత్నం పాల్గొన్నారు.



ఉగాది సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు

టిడిపిలో పలువురి నేతల చేరిక

ఆత్రేయపురం : కట్టుంగ గ్రామంలో సోమవారం పలువురు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి టిడిపి కొత్తపేట అభ్యర్థి బండారు సత్యానందరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పాలనలో గ్రామీణ ప్రజలు విసిగి పోయారన్నారు. సంపద సృష్టించి గ్రామాలను అభివృద్ధి చేసే తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డవనేని త్రినాథరావు, దొడ్డవనేని శ్రీధర్, కరుటూరి నరసింహారావు, వంటే విజయకుమార్, పేరిచెర్ల భీమరాజు, కరుటూరి రవి పాల్గొన్నారు.

ఘనంగా నూకాంబిక తీర్థం

ప్రజాశక్తి - ఆలమూరు రూరల్

చింతలూరు నూకాంబిక అమ్మవారి ఆలయంలో ఆదివారం రాత్రి పెద్దజాతర, సోమవారం తీర్థ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. యాత్రికుల తాకిడి అధికంగా ఉండటంతో అధికార యంత్రాంగం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది. ఏప్రిల్ 9న ఉగాది వేడుకలకు అమ్మవారి సన్నిధిలో అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసామని ఆలయ ఇఒ ఎం.శివరామకృష్ణ తెలిపారు. తర్వాత నెలరోజులు పాటు తీర్థ మహోత్సవాలు నిర్వహిస్తామని ఆయన వివరించారు. యాత్రికులు అమ్మవారిని దర్శించుకునేందుకు తమ కుటుంబ సభ్యులతో కలిసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. దీంతో యాత్రికులకు సౌకర్యవంతమైన దర్శనాన్ని ఆలయ అధికారులు కల్పించారు. సిఐ రామకుమార్, ఎస్ఐ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో అణువణువునా పోలీసు సిబ్బందితో పటిష్టమైన భద్రత కల్పించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షణ పనులు చేపట్టారు. అమ్మవారి సన్నిధిలో చండీహోమం చేసి, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ భాస్కర్ శ్రీనివాస్, అటెండర్ వీరన్న, ఆలయ ఆసాదులు, యాత్రికులు పాల్గొన్నారు.



పిల్లలతో కాగడాలు వేయిస్తున్న యాత్రికులు

దీప్తిలో ఉగాది సంబరాలు

మామిడికుదురు : దీప్తి కళాశాలలో సోమవారం ముందస్తు క్రోధి నామ సంవత్సర ఉగాది సంబరాలు జరుపుకున్నారు. యువతులు సంప్రదాయ వస్త్రధారణలో పరికిణీ, ఓణీ ధరించి పంటపొలాల గట్లపై తిరుగుతూ సందడి చేశారు. ఉగాది పచ్చడి అందరికీ పంచారు. డివివి.సత్యనారాయణ ఆధ్వర్యాన పంచాంగ శ్రవణంలో స్థానికులు పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

రంగంపేట మండలం, వడిశలేరు గ్రామ కాపురస్తులు శ్రీ ఉప్పలపాటి శ్రీరామచంద్రమూర్తి (S/o. వెంకన్న) గారు యిచ్చిన ప్రకటన.

ది. 26-3-2024వ తేదీన మా ఉమ్మడి స్థిరాస్తికి సంబంధించిన **457/1970 నంబరు** గల పార్టీషన్ డీడ్ డాక్యుమెంట్‌ను తీసుకొని మోటారు సైకిల్‌పై పెద్దాపురం వెళుతుండగా ఎక్కడో పడిపోయినది. సదరు డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయ వలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు:

ఉప్పలపాటి శ్రీరామచంద్రమూర్తి

వడిశలేరు, సెల్: 7075222666

మహారాజశ్రీ 3వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు J.F.C.M.వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 345/2021

Between:

Valavala Srinivas, S/o. Suri Babu, Hindu, aged 34 years, D.No. 40-4-39, Mangalavarapu peta, Rajamahendravaram, E.G.District.

...*Plaintiff*

AND

Pyla Raju Babu, S/o. Mahalakshmi, Hindu, aged 30 years, D.No. 4-98, Ramalayam Center, Billananduru, Kotananduru Mandal, E.G.Dist.,

...*Defendant*

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్సు/నోటీసులు పంపినా తీసుకోకుండా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 29-4-2024 సం॥ర తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **ఎల్.జయలక్ష్మి**

09-4-2024 అడ్వకేట్, రాజమండ్రి

దస్తావేజు పోయినది

నా క్లయింట్ కాకినాడ జిల్లా, కాకినాడ, జగన్నాధపురం గుడిమెట్ల వారి వీధి, డో.నెం. 45-7-1 కాపురస్తులు **చక్కపల్లి సత్తెయ్య గారి కుమార్తు చక్కపల్లి రామకృష్ణ గారు** నాకు యిచ్చిన సంజాయిషీపై యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్ కాకినాడ పట్టణంలో వారి యజమాని విజయ్ అగర్వాల్ గారి భార్య సంజు అగర్వాల్ గార్కి సంబంధించిన అగర్వాల్ & కో నందు గత 6 సం॥ల నుండి పనిచేయుచున్నానని వారి యజమానికి కాకినాడ పట్టణంలో సాంబమూర్తి నగర్‌లో గల యింటికి సంబంధించిన దస్తావేజు కాకినాడ సబ్-రిజిస్ట్రారు ది. 27-9-1997న రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ క్రయ **దస్తావేజు నెం. 8023/1997** ను జిరాక్స్ నిమిత్తము వారి యజమాని ఇంటి వద్ద నుండి కల్పన సెంటర్ వద్దకు ది. 3-4-2024వ సం॥ర తేదీన సుమారు ఉ॥ 10.00 గం॥ల ప్రాంతంలో తీసుకొని వెళ్ళుచుండగా సదరు ఒరిజినల్ క్రయ దస్తావేజు కలిగిన సంచి బైక్ నుండి పరిసర ప్రాంతాల్లో ఎక్కడో జారి పడిపోయినది. అది ఎంత వెతికినను దొరకలేదని తెలుపుచున్నారు. కావున ఎవరికైనా దొరికిన యెడల నా క్లయింట్‌కు గాని లేదా ఈ క్రింది అడ్రసుకు గాని తెలియజేసిన వారికి తగిన పారితోషకము ఇవ్వబడును.

కాకినాడ, తేది. 08-04-2024

పలివెల కృష్ణదేవరాయులు

అడ్వకేట్ & నోటరీ, డో.నెం. 44-14-4, మున్నవారి వీధి, జగన్నాధపురం-533002

సెల్: 9885065248



బుల్లియ్య పుట్టినరోజు వేడుకల్లో నాయకులు

సేవాతత్పరుడు వక్కలంక బుల్లియ్య

ప్రజాశక్తి - అంబాజీపేట

వక్కలంక బుల్లియ్య రాజకీయాలకతీతంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారని జనసేన పార్టీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ ప్రశంసించారు. పుల్లేటికుర్రులో సర్పంచ్ జల్లి బాలరాజు, చిన్నం బాల విజయరావు ఆధ్వర్యంలో సోమవారం బుల్లియ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సత్యనారాయణ బుల్లియ్య చేత కేక్ కట్ చేయించి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 40 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. దంతులూరి శ్రీను రాజు, ఆరిగెల సూరిబాబు, వాసంశెట్టి కుమార్, గుమ్మడి వెంకటేశ్వరరావు, పెండ్ర రమేష్, యడ్లపల్లి తుక్కియ్య, నూకపెయ్యి చిన్న పలువురు టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **NALLI SRIMALATI** W/o. Nalli Suvarnaraju, D.No. 2-152, Church Peta, Ramarajulanka, Malkipuram Mandal, Dr.B.R. Ambedkar Konaseema Dt. A.P. I have changed my name from **CHOPPALA SRIMALATI** (Old name) to **NALLI SRIMALATI** (New name) hence forth I am being called **NALLI SRIMALATI** W/o. Nalli Suvarnaraju, for all purposes.

CHANGE OF NAME

I, **"BASHEERA VICKY DUBEY, W/o.VICKY RANJITH DUBEY,** Residence D.No.12-1-7, Rayapeta, Nidadavole Mandal, Nidadavole, E.G.Dist.,534 301, i have changed My name Before Marriage **SHAIK BASHEERA after Marriage BASHEERA VICKY DUBEY** as per affidavit dated 06.04.2024 for future referance.

మహారాజశ్రీ IX వ అదనపు జిల్లా జడ్జి మరియు ఫ్యామిలీ కోర్టులో, రాజమహేంద్రవరం

G.O.P. 86/2023

బిట్వీన్:

దొడ్డిపట్ల సత్యవతి -పిటీషనర్

మరియు

NIL -రెస్పాండెంట్

ప్రకటన

పై నెంబరు గార్డియన్ ఓ.పి. గ్రంథము నందు పిటీషనరు వారి మనుమరాలు అయిన (కుమారుడి కూతురు) దొడ్డిపట్ల దర్శిని తరపున గార్డియన్‌గా నియమించమని కోరుతూ పైన తెల్పిన కోర్టులో పిటిషన్‌ను దఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో ఎవరికైనను ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల శ్రీ కోర్టు వారి ఎదుట **ది. 25-04-2024వ తేదీ ఉదయం 10.30 గం॥లకు** స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై తమ యొక్క ఆక్షేపణలను తెలుపవలెనని ఈ జనరల్ పబ్లికేషన్ ద్వారా యావన్మందికి తెలియచేయడమైనది.

పి.అప్పారావు, అడ్వకేట్

రాజమహేంద్రవరం

సెల్: 9866128918

In the Court of the Civil Judge (Senior Division), Tanuku

O.S. 141/2015

Between:

Plaintiff: Karuturi Gangabhavani

Defendants:

Simhadri Sitarathnam and Others

వాది తరపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:

D-11: కరుటూరి ఆనందరావు, S/o. లేటు నాగేశ్వరరావు, పురుషుడు, 59 సం॥లు, కానూరు గ్రామం, పెరవలి మండలం.

D-12: కరుటూరి శ్రీదేవి, D/o. లేటు నాగేశ్వరరావు, స్త్రీ, 53 సం॥లు, కానూరు గ్రామం, పెరవలి మండలం.

పై నెంబరు దావా గ్రంథములో 11, 12 ప్రతివాదులైన మీకు శ్రీ కోర్టు వారి ఆదేశం ప్రకారం ఎన్నిసార్లు సమన్సు పంపించిననూ మీకు అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 02-5-2024న ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొన వలసినదిగాను, అట్లు కాని యెడల శ్రీ కోర్టు వారు మీపై పరోక్షమున తీర్మానించుదురని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.

K.SRINIVASA RAO

I.D.L.KIRANMAI

Advocates, Tanuku

Cell: 93467 65169



అభిమానులు రూపొందించిన నవరత్నాల శకటం

ఎంపీకి నవరత్నాల రథం బహూకరణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

సిఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రూపొందించిన నవరత్నాల పథకాల రూపంలో తయారు చేసిన రథాన్ని ఆ పార్టీ నాయకులు రూపొందించి ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆయన తనయుడు సూర్యప్రకాష్‌కు అందించారు. మండలంలోని హసన్‌బాద గ్రామంలో గ్రామస్తులు తయారు చేసిన నవరత్నాల రథంలో జగన్ కాలనీలు తదితర పథకాలకు సంబంధించిన వాటిని రూపొందించి శకటంగా తయారు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను శకటం రూపంలో తయారు చేయడం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్‌కు సోమవారం ఆ రథాన్ని అందజేసి అభిమానాన్ని చాటుకున్నారు.

ప్రపంచ శాంతికి ప్రతీక ఇఫ్తార్

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలం ర్యాలి గ్రామానికి చెందిన అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు రావులపాలెం ఆర్‌కె హోటల్స్ సౌజన్యంతో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ర్యాలి పరిసర ప్రాంత ముస్లిములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సంఘం రాష్ట్ర నాయకులు షేక్ వలియా సాహెబ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా క్రమం తప్పక ప్రపంచ శాంతి కోసం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుని ఇస్తున్న శ్యామ్ జాదూగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు నేటి సమాజంలో పలువురికి ఆదర్శమన్నారు. విదేశాలలో వైద్య వత్తిలో మంచి అవకాశాలు వచ్చినా అక్కడ స్థిరపడకుండా స్వదేశంపై ఉండే అభిమానంతో తన తండ్రి మొదలుపెట్టిన సమాజ హిత కార్యక్రమాలను కొనసాగిస్తున్న లండన్ డాక్టర్ మోహిత్ కృష్ణ అభినందనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో ఆదం, బాబ్జి, ఇస్మాయిల్, బాబాజీ, గౌస్, మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు శ్యామ్ అన్నపూర్ణ, డాక్టర్ మోహిత్, రిషిత్ తదితరులు పాల్గొన్నారు.



మురుగు పారని డ్రెయిన్

బుల్లిపేటలో పారని మురుగు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండల కేంద్రం ఆత్రేయపురం శివారు దళిత బుల్లిపేటలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురుగునీరు ముందుకు వెళ్లే పరిస్థితి లేక రోడ్లపైకి చేరుతోంది. దీనికి తోడు డ్రైనేజీలో అడ్డుకట్టలు వేయడంతో పాటు మట్టి వేసి పూడ్చి వేయడంతో మురుగనీరు ముందుకు వెళ్లే దారి లేక రోడ్డుపై ఎగబాగుతోంది. దీంతో దోమలు వృద్ధి చెంది రాత్రిలో కంటిమీద కునుకు లేకుండా బాధిస్తున్నాయి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు పంచాయితీ అధికారులకు విన్నవించినా పట్టించుకున్న దాఖలాలు లేవని వారు చెబుతున్నారు. మురుగనీరు ముందుకు వెళ్లేలా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

అగ్నిప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి-మండపేట

కేశవరంలో దేవునితాళ్ల కాలనీలో బూల సుగుణమ్మకు చెందిన తాటాకిల్లు సోమవారం దహనమయ్యింది. ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా హుటాహుటిన వచ్చి మంటలను అదుపు చేశారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ రెవెన్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సుమారు రూ.50 వేల ఆస్తినష్టం ఉంటుందని స్థానికులు తెలిపారు.

జనసేనలో గ్రూపుల పోరు...!

- సీటు ఎంపికలో అసంతృప్తి
- బొంతుకే సీటు ఇవ్వాలని యత్నాలు
- కార్యక్రమాలకు దూరంగా ముఖ్య కేడర్

ప్రజాశక్తి-రాజోలు

సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ జనసేన పార్టీలో వర్గపోరు తార స్థాయికి చేరుకుంటోంది. జనసేనాని నిర్ణయాలపై ముఖ్య నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి పని చేస్తున్న తమకు కనీస గుర్తింపు లేదని వాపోతున్నారు. చివరకు ఏం చేయాలో దిక్కు తోచని పరిస్థితుల నడుమ పార్టీని వీడుతున్నట్లు సమాచారం. రాష్ట్రంలోనే జనసేనకు బలమైన రాజోలు ఉంటుందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో గెలిచిన ఏకైక సీటు రాజోలు. గత రాష్ట్రంలోనే ఏకైక స్థానం రాజోలులో గెలుపొందారు. ఇటువంటి చోట ఆ పార్టీలో లుకలుకలు ఒక్కొక్కటిగా బయట పడుతుండడం చర్చనీయాంశంగా మారింది. ఈ గ్రూపుల పోరు వచ్చే ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం లేకపోలేదని విశ్లేషకులు భావిస్తున్నారు

రసవత్తంగా రాజోలు రాజకీయాలు...!

రాజోలులో రాజకీయాలు రసవత్తకరంగా మారాయి. రాజోలు నియోజకవర్గానికి జనసేన పార్టీకి మధ్య అబినాభావ సంబంధం ఉంది.. గత ఎన్నికల్లో రాష్ట్రంలోనే జనసేన పార్టీ నెగ్గిన ఏకైక స్థానం రాజోలు నియోజకవర్గం. ఈ ప్రాంత ప్రజలకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రుణపడి ఉన్నానని పలుమార్లు చెప్పిన సందర్భాలు లేకపోలేదు. ప్రస్తుతం రాజోలు నియోజకవర్గం నుండి జనసేన పార్టీ పోటీ చేయబోతుందని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. గత ఎన్నికల్లో జనసేన పార్టీ నుండి గెలిచి అధికార వైసిపిలోకి వెళ్లిపోయిన ఎంఎల్ఎ రాపాక వైసిపి అమలాపురం ఎంపి అభ్యర్థిగా బరిలో ఉన్నారు. రాజోలు నియోజకవర్గంలో వైసిపి తరుపున 2014, 2019 ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిపాలైన బొంతు రాజేశ్వరరావు రెండేళ్ల క్రితం వైసిపిని వీడి, జనసేన పార్టీలో చేరారు. అప్పటి నుంచి తనదే సీటు అంటూ ఊరూ వాడా ప్రచారం చేశారు. సర్వేలు తనకు సానుకూలంగా ఉన్నాయని, కచ్చితంగా తనకు సీట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా రాజోలు నుండి పోటీ చేసేందుకు దేవ వరప్రసాద్ సిద్ధమవుతున్నారు. ఆయన రిటైర్డ్ ఐఎఎస్. చంద్రబాబు ప్రభుత్వంలో పని చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు సన్నిహితునిగా పేరుంది. పవన్ కళ్యాణ్ జనవాణి కార్యక్రమాలకు సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు. సొంత గ్రామం రాజోలు నియోజకవర్గంలో ఉండడంతో ఇక్కడ నుండి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. కానీ నియోజకవర్గంలో ఎక్కువ పరిచయాలు లేకపోవడం జనసేనలో వర్గపోరు టిడిపిని కలుపుకు పోవడంలో ఆయన వెనుకంజలో ఉఉన్నారు. నియోజకవర్గంలో బలమైన నాయుకునిగా ఉన్న బొంతు రాజేశ్వరరావు జనసేన అభ్యర్థి ఎంపికపై అసంతృప్తి వ్యక్తం చేయడం, మరో వైపు నియోజకవర్గంలో విస్తత పరిచయాలు ఉన్న గొల్లపల్లి సూర్యారావు వైసిపి అభ్యర్థిగా బరిలో ఉండటం జనసేన విజయం అంత సునాయాసంకాదని విశ్లేషకులు అంటున్నారు.



బొంతు రాజేశ్వరరావు



దేవ వరప్రసాద్

ముఖ్య కేడర్ బొంతుకు మద్దతు...!

రాజోలు నియోజకవర్గంలో ఉన్న జనసేన ప్రజా ప్రతినిధులు మలికిపురం ఎంపిపి, చింతలపల్లి వైస్ ఎంపిపి, రాజోలు, మలికిపురం మండల అధ్యక్షులు, గ్రామశాఖ అధ్యక్షుడు, పార్టీ ఆవిర్భావం నుండి ఉన్న ముఖ్య జనసేన కేడర్ మొత్తం బొంతు రాజేశ్వరరావు వైపు ఉంది. టిడిపిలో ఒక వర్గం పూర్తిగా ఉమ్మడి అభ్యర్థి దేవ వరప్రసాద్‌కు దూరంగా ఉండటం వంటి అంశాలు రాజోలు నియోజకవర్గంలో జనసేకు పార్టీకి గొడ్డలిపోటు. టిడిపిలోని ఒక వర్గం, జనసేనలో ఒకవర్గం బొంతు రాజేశ్వరరావుకే సీటు వస్తుందని, గెలుపు సునాయసం అవుతుందని భావించారు. కానీ బొంతుకు టికెట్ ఇవ్వకపోవడంతో వాళ్ళు అసహనం వ్యక్తం చెస్తున్నారు. దీంతో సీటు మార్చే ఆలోచనలో జనసేన పార్టీ అధిష్టానం ఉన్నట్లు నియోజకవర్గంలో ముఖ్య నాయుకులు అంటున్నారు.

భౌతిక శాస్త్ర నోట్స్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమలాపురం

ఎపి ఫిజికల్ సైన్స్ ఫోరం తయారు చేసిన పదో తరగతి భౌతిక శాస్త్ర నోట్స్‌ను డిఇఒ ఎం.కమల కుమారి సోమవారం ఆవిష్కరించారు. నూతన విద్యా సంవత్సరంలో పదో తరగతి పాఠ్యపుస్తకాలు రాబోతున్నాయని ఆమె తెలిపారు. దీనికి సంబంధించిన అంశాలకు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు చేపట్టిన ప్రతి పాఠ్యాంశానికీ సంబంధించిన నోట్స్‌ను జిల్లాలోని వివిధ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు తయారు చేసినట్టు ఆమె తెలిపారు. ఆయా ప్రతులను ప్రతి పాఠశాలకూ అందజేస్తామని చెప్పారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం అధ్యక్షుడు బెహరా సత్యనారాయణమూర్తి, ప్రధాన కార్యదర్శి గిరజాల వివిఎస్.సుబ్రహ్మణ్యం, ఉప విద్యాశాఖ అధికారి శ్రీపాద లక్ష్మీ నరసింహ ఫణి, డిసిఇబి సెక్రటరీ హనుమంతరావు, ఫోరం అధ్యక్షుడు బిఎస్ఎన్.మూర్తి, ప్రధాన కార్యదర్శి జివిఎస్. సుబ్రహ్మణ్యం, ఆర్థిక కార్యదర్శి అడబాల లక్ష్మీనరసింహారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ.వెంకట్రావు, శ్రీదేవి, మహిళా అధ్యక్షులు దుర్గాభవాని, వరద శ్రీనివాస్, శ్రీధర్, కృష్ణ, శ్రీవల్లి పాల్గొన్నారు.



భౌతిక శాస్త్ర నోట్స్ ఆవిష్కరిస్తున్న డిఇఒ

బిసిల రక్షణకు ప్రత్యేక చట్టం

ప్రజాశక్తి- పి.గన్నవరం

రానున్న ఉమ్మడి కూటమి ప్రభుత్వంలో బలహీన వర్గాల కోసం ప్రత్యేక రక్షణ చట్టం చేస్తామని జెడ్‌పి మాజీ చైర్మన్ నామన రాంబాబు అన్నారు. కె.ఏనుగుపల్లిలో సోమవారం నిర్వహించిన జయహో బిసి సమావేశంలో పలువురు మాట్లాడారు. జనసేన పార్టీ పి.గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ బిసిలకు అండగా ఉంటామన్నారు. ఈ సమావేశంలో డొక్కా నాథ్‌బాబు, మట్టపర్తి రామకృష్ణ, పెచ్చెట్టి విజయలక్ష్మి, సంసాని పెద్దిరాజు, వాసంశెట్టి కుమార్, నక్కా సత్యనారాయణ, శేర్ శ్రీను, కుంపట్ల నాయుడు పాల్గొన్నారు.



గవర్నర్ అవార్డు గ్రహీతకు సత్కారం చేస్తున్న సభ్యులు

'ఇంటి' వారి ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి -మామిడికుదురు

వివిధ ప్రాంతాల్లో ఉన్న ఇంటి వారి పేరు కలిగిన కుటుంబాలు సోమవారం మామిడికుదురు వేదికగా కలిసి సందడి చేశారు. పేరూరు, న్యాజీవీడు, ధవళేశ్వరం ప్రాంతాల్లో ఉన్న 120 కుటుంబాలు ఒకే వేదికపై కలిసి ఆత్మీయత పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఇరిగేషన్ రిటైర్డ్ ఉద్యోగి వెంకట నారాయణకు సన్మానం చేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవంలో గవర్నర్ అబ్బుల్ నజీర్ ద్వారా అవార్డు అందుకున్న అల్లవరం మండలం తాడికోన విఆర్ఒ హరి దుర్గా ప్రసాద్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఒకరికొకరు చిరునామాలు నోట్ చేసుకుని ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.

ఘనంగా శ్రీవాగ్దేవి స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం వడ్డిగూడెం శ్రీవాగ్దేవి స్కూల్లో వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్కూల్లో నర్సరీ చదువుతున్న చిన్నారుల ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పిట్ట కొంచెం కూత ఘనం అన్న చందంగా ప్రారంభ గీతంలో అందరినీ ఆకట్టుకున్నారు. 5 గంటల పాటు ఏకధాటిగా సాగిన చిన్నారుల వైవిధ్య భరితమైన నృత్య రూపక ప్రదర్శనలిచ్చారు. చిన్నారుల ప్రతిభకు పట్టం కడుతూ పాఠశాల నిర్వాహకులు నిర్వహించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు దేశభక్తి, గురుభక్తిని చాటి చెప్పాయి. ఈవేడుకలలో భాగంగా వివిధ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన శ్రీ వాగ్దేవి విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రిన్సిపల్ శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ స్థాయిలో సాధించిన విజయాలను, ప్రశంసించారు.



వాగ్దేవి స్కూల్ వార్షికోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

జంపింగ్‌లు...

-నిన్న ఒక పార్టీ...నేడు మరో పార్టీ
-ఇదే మా తీరు అన్నట్లుగా నేతలు
-ముక్కున వేలేసుకుంటున్న ప్రజలు

ప్రజాశక్తి - సామర్లకోట

'ఆ గట్టునుంటావా ఓ మల్లన్న..ఈ గట్టునుంటావా.. ఓ మల్లన్న' అంటూ రంగస్థలం సినిమాలో ఎన్నికల వ్యవహారంపై వచ్చిన పాట మాదిరిగా ఈ పూట ఆ గట్టు, రేపు మరో గట్టు అన్నట్లుగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు నిమిషాల్లో పార్టీలు మారిపోతున్నారు. నిన్న ఒక పార్టీలో చేరిన వారు నేడు మరో పార్టీలో చేరుతూ ఇదే మాతీరున్నట్లుగా గోడ మీద పిల్లులు వ్యవహరిస్తున్నారు. ఎన్నికలు సమీస్తున్న తరుణంలో పెద్దాపురం నియోజక వర్గంలో రాజకీయ పార్టీల తీరును ప్రజలు ముక్కు న వేలేసుకునే పరిస్థితి కన్పిస్తోంది.



సామర్లకోట పట్టణంలో నాయకులు, కౌన్సిలర్‌లు, మాజీ కౌన్సి లర్‌లు, మాజీ వైస్ చైర్మన్‌లు అనే తేడా లేకుండా రోజుకో పార్టీ కండువాలు కప్పు కుంటూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. గత కౌన్సిల్‌లో టిడిపిలో మున్సిపల్ చైర్‌పర్సన్‌గా వ్యవహరించిన మన్యం పద్మావతి భర్త సీనియర్ కౌన్సిలర్ మన్యం చంద్రరావు గత నాలుగేళ్లపాటు ఏ పార్టీతోనూ సంబంధాలు లేవన్నట్లుగా వ్యవ హరించారు. ఎన్నికల సమీపిస్తున్న తరు ణంలో ఒక్కసారిగా ఆయన వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. అందుకు ప్రతిఫలంగా అధికార పార్టీ ఆయనకు మున్సిపల్ కౌన్సిల్ కో ఆప్షన్ సభ్యుడిగా నియమించింది. అలాగే మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోలి వెంకట అప్పా రావు చౌదరి (దొర బాబు) మొన్నటి వర కూ వైసిపిలో అసమ్మ తి వర్గ నాయకుడుగా ఉన్నారు. ఎన్నికల నేపథ్యంలో వైసిపి పెద్దాపురం నియోజక వర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు బుజ్జగిం పుతో ఇటీవల వైసిపి కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి చలమల శెట్టి సునీల్ సమక్షంలో వైసిపికి మద్దతుగా కొనసాగు తానని ప్రకటించారు. అయితే దొరబాబుకు మద్దతుగా పని చేస్తానని ప్రకటించిన కొద్ది రోజులకే ఆయన టిడిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి, ఎంఎల్ ఎ నిమ్మ కాయల చినరాజప్ప సమ క్షంలో టిడిపి కండువాను కప్పుకున్నారు. ఇదే క్రమంలో మరో మాజీ కౌన్సిలర్ ఎంద్రు సాయి వెంక టరమణ కొద్ది రోజుల క్రితం వైసిపిలో చేరా రు. అయితే నాలుగు రోజుల వ్యవధిలోనే ఆయన తిరిగి టిడిపికి జై కొట్టారు. గత నెల రోజులుగా ఒక పార్టీ నుంచి మరో పార్టీ లోకి..తిరిగి ఆ పార్టీ నుంచి సొంత గూటికి చేరుతున్న తంతు నేటికీ కొనసాగుతోంది. తాజాగా వైసిపికి చెందిన 8వ వార్డు కౌన్సిలర్ పిల్లాడి సత్యవతి వైసిపికి షాక్ ఇచ్చి టిడిపిలో చేరారు.

పోటాపోటీ గా చేరికలు..

అధికార వైసిపి, టిడిపి, జనసేన, బిజెపి కూటమి పార్టీలు ఎన్నికల ప్రచారంలో మునిగి తేలుతున్నారు. ఈ నేపథ్యంలోనే వివిధ సామాజికవర్గాలకు చెందిన ప్రజలను తమ తమ పార్టీల్లో పోటా పోటీగా పార్టీ కండువాలు కప్పుతూ తమ బలాన్ని నిరూపించుకునే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి 100 మంది, 200 మంది కార్య కర్తలు చేరుతున్నట్లు మీడియాకు ప్రకటనలను విడుదల చేస్తున్నారు. సాధారణ ప్రజలు పలానా పార్టీ అని ముద్ర వేసుకునేందుకు సిద్ధపడరు. కానీ ప్రస్తుత ఎన్ని కల తంతు అంతా సాధారణ ప్రజలకు సైతం ఏదో ఒక పార్టీ ముద్ర వేసి పార్టీ కండు వాలు కప్పడం పరిపాటిగా మారిపోయింది.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

11న పూలే జయంతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఈనెల 11న స్థానిక ప్రజా సంఘాల భవనంలో నిర్వహించే మహాత్మ పూలే జయంతిని విజయవంతం చేయాలని విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు ఏడుకొండలు, మండల ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు పిలుపునిచ్చారు. పూలే జయంతి సందర్భంగా ముద్రించిన కరపత్రాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ మధ్యాహ్నం రెండున్నర గంటలకు ప్రజాసంఘాల భవనంలో జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అంబేడ్కర్, పూలే అభిమానులు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

ఉగాది పురస్కారానికి తాతాజీ ఎంపిక

ప్రజాశక్తి - తాళ్లరేవు



విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ప్రతీయేటా అందిస్తున్న ఉగాది పురస్కారానికి తాళ్లరేవు పంచాయతీ శ్రీరంగనాయకపురం గ్రామానికి చెందిన ఆస్ట్రాలజిస్ట్ వెదురు పావులూరి తాతాజీ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆ సంస్థ నుంచి సమాచారం అందినట్లు ఆయన సోమవారం తెలి పారు. ఈ నెల 14వ తేదీ హైదరాబాద్‌లోని బేగంపేట టూరి జం ప్లాజాలో నిర్వహించనున్న విశ్వగురు ఉగాది పురస్కా రాలు-2024 కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందు కోనున్నట్లు తెలిపారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి గార్డెన్

ఆస్ట్రేలియాలో ఘనంగా ఉగాది సంబరాలు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఆస్ట్రేలియాలో తెలుగు అసోసియేషన్ సౌత్ ఆస్ట్రేలియా (తాసా) ఆధ్వర్యంలో ఉడ్ విల్లి టౌన్ హాలులో ఉగాది సంబరాలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించినట్లు సంస్థ అధ్యక్షులు శీలం సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. సౌత్ ఆస్ట్రేలియా దేశ ప్రతినిధులు మేయర్ ఏంజిల్ ఇవన్స్, ఎంపీ, విద్యా శాఖ మంత్రి జాన్ గార్డెన్ ముఖ్య అతిథులుగా హాజరై 'తాషా' సంస్థకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఇందుగల ప్రసాద్ నాయుడు క్రోధి నామ ఉగాది విశిష్టతను, ఉగాదికి తెలుగు ప్రజలకున్న సంబంధాన్ని వివరించారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా కూచిపూడి భరత నాట్యం, జానపద నృత్యాలు, ఆధునిక నృత్య రీతులను బాలికలు ప్రదర్శించారు. జంపా శాలిని, శ్రీ పెరం బుదూర్ హారిక, ప్రగడ భావజ్ఞ యాంకర్లుగా వ్యవహరించారు. అనంతరం వివిధ పోటీల్లో పాల్గొన్న విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద, చంద్రకని వేణు గోపాలరావు, శివాజీ పాల్గొన్నారు.

ఘనంగా నూకాలమ్మ చల్ల ఘటం ఊరేగింపు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కాండ్రకోట నూకాలమ్మ జాతరలో సోమవారం చల్ల ఘటం (కుండ) ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆశాది వీరార్జున్ చల్ల ఘటాన్ని తలపై ధరించి డప్పుల దరువుల మధ్య ఊరేగింపుగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లారు. తమ ఇంటిలోని చల్ల కొంత కుండలో వేశారు. ఆశాది కుండలోని చల్ల కొంత ఆ ఇంటి వారికి ఇచ్చారు. ఆ చల్లను ఇంటిలో ఉన్న చల్లలో కలిపి ఇంటిల్లాపాది వినియోగించుకుంటారు. గ్రామ సమైక్యతకు కోసం ఈ ఆచారం కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

సీతారామమూర్తి మృతికి సిపిఎం నివాళి

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ మున్సిపల్ మాజీ చైర్మన్ జ్యోతుల సీతారామ్మూర్తి మృతికి సిపిఎం కాకినాడ జిల్లా కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. సోమవారం సిపిఎం నాయకులు సీతారామ్మూర్తి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిపిఎం కాకినాడ జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ సీతారామ్మూర్తి 1982 నుంచి 1992 వరకూ కాకినాడ మున్సిపాలిటీకి పదేళ్లపాటు చైర్మన్‌గా సేవలు అందించారని తెలిపారు. జ్యోతుల తన పదవీ కాలంలో అన్ని పార్టీల మన్ననలు పొందారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఆయనను గౌరవి స్తాయని తెలిపారు. కాకినాడలో విద్యార్థి(ఎస్ఎఫ్ఐ), యవజన (డివైఎఫ్ఐ) ఉద్యమాలకు ఆయన ఎనలేని సహాయ సహకారాలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దువ్వా శేషబాబ్జి, జి.బేబీరాణి, తిరుమలశెట్టి నాగేశ్వరరావు, సిహెచ్.అజయ్‌కుమార్, పి.రామకృష్ణ, మేడిశెట్టి రమణ, పి.వీరబాబు, టి.రాజా, ఎవి.కృష్ణాజీరావు నివాళులర్పించారు.



సీతారామమూర్తి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

సైబర్ భద్రతపై నృత్య ప్రదర్శన

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రజల్లో సైబర్ భద్రతపై నృత్య ప్రదర్శన ద్వారా అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. సోమవారం సామర్లకోట - అచ్చంపేట ఎడిబి రోడ్‌లో లక్ష్య ఇంటర్నేషనల్ పాఠ శాలలో జరిగిన ఈ అవ గాహన కార్యక్రమంలో విద్యార్థులు ఫ్లాష్ మాబ్ నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ప్రజలం దరూ సైబర్ నేరాల గురిం చి తెలుసుకోవాలని, ఫోన్‌లలో తెలియని లింకులను క్లిక్ చేయడం, తెలియని ఆప్స్ డౌన్‌లోడ్ చేయడం కారణంగా ప్రమాద పరిస్థితి ఏర్పడుతుందన్న విషయాలను నృత్య రూపకంలో వివరించారు. వ్యక్తి గత సమాచారం, బ్యాంకు వివరాలు రహస్య సమాచారం సైబర్ నేరగాళ్ల ఆధీనంలోకి వెళ్లిపోతాయనే విషయాన్ని తెలియజేశారు. మహిళలు అనేక మంది ఈ సైబర్ నేరాలకు బలి అవుతున్నారని విద్యార్థులు తమ నృత్య ప్రదర్శన ద్వారా తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వందనా బోహ్రా, వైస్ ప్రిన్సిపల్ హేమ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యా యులు, విద్యార్థులు, వారి తల్లీదండ్రులు పాల్గొన్నారు.



నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

ఆస్తి పన్నుపై 5 శాతం రాయితీ

ప్రజాశక్తి - కాకినాడ

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును ఏక మొత్తంగా చెల్లించిన వారికి 5 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. రాష్ట్ర పుర పరిపాలన శాఖ ఉత్తర్వుల ప్రకారం ఏప్రిల్ 30వ తేదీ లోపు పన్ను చెల్లించే వారికి ఈ రాయితీ వర్తిస్తుందన్నారు. పన్ను బకాయిలో ఐదు శాతం తగ్గించి చెల్లించవచ్చునన్నారు. అన్ని సచివాలయాల్లోనూ, నగరపాలక సంస్థ కార్యాలయంలోనూ పన్ను చెల్లించవచ్చునన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సర పన్నును ఒకేసారి చెల్లించిన వారికి మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుందని స్పష్టం చేశారు.



సదస్సులో మాట్లాడుతున్న హరివెంకటకుమార్

విజ్ఞానదాయకంగా ముగిసిన సదస్సు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలో ఇఇఇ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ ఇంటరాక్షన్' అనే అంశంపై సదస్సు విజ్ఞానదాయకంగా ముగిసినది. ఈ సదస్సులో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ చీఫ్ మేనేజర్ ఎ.హరివెంకటకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భవిష్యత్తు అంతా పునర్ ఉత్పాదక వనరులదేనని విద్యా ర్థులు ఆ దిశగా సృజనాత్మకమైన ఆవిష్కరణలు చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అప్రెంటిస్ శిక్షణ తరగతుల్లో పాల్గొని మీ మీ రంగాల్లో నూతన సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి హరివెంకటకుమార్‌ను కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌టివివిఎస్.కుమార్ జ్ఞా పికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఎ.మాధవరావు, ఇఇఇ విభాగాధిపతి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఆలయ తలుపులు మూసివేత

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కాండ్రకోట నూకాలమ్మ జాతరలో భాగంగా సోమవారం ఊయల సేవ నిర్వహించి రాత్రి అమ్మవారికి మహా నైవేద్యం సమర్పించి ఆలయ తలుపులు మూసి వేస్తారని ఆలయ కార్యనిర్వహణాధికారి తలాటం వెంకట సూర్యనారాయణ తెలిపారు. ఈనెల 9వ తేదీన ఆలయ తలుపులు తెరవబడవన్నారు. 10వ తేదీన ఆలయ ద్వారాన్ని తెరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గవరసాన వీరాస్వామి పాల్గొన్నారు.

పిఒ, ఎపిఒలకు తగిన శిక్షణ ఇవ్వాలి: కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ

రానున్న సాధారణ ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ప్రిసైడింగ్ అధికారులు(పిఒ), అసిస్టెంట్ ప్రిసైడింగ్ (ఎపిఒ)లకు సక్రమంగా విధులు నిర్వర్తించేలా శిక్షణ ఇవ్వాలని మాస్టర్ ట్రైనీలను జిల్లా కలెక్టర్ జె.నివాస్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల తేదీకి ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ దగ్గర నుంచి తిరిగి పోలింగ్ పూర్తి చేసుకుని రిసెప్షన్ సెంటర్ వరకు ఎన్నికల సిబ్బంది అనుసరించాల్సిన మెలకువలు, పోలింగ్ సామాగ్రి కేటాయింపు, మే 13న


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

జరిగే పోలింగ్ ప్రక్రియ నిర్వహణ, ఇవిఎం, వివిప్యాట్‌ల పనితీరు వంటి అంశాలపై మాస్టర్ ట్రైనీలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ఈనెల 12, 13 తేదీల్లో పిఒ, ఎపిఒలకు, 15, 16 తేదీల్లో ఒపిఒలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ అంతా సజావుగా జరిగేందుకు ప్రతీ అంశంపైన పోలింగ్ సిబ్బంది పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే పిఒ, ఎపిఒలు ఎటు వంటి ఇబ్బందులు పడకుండా ధైర్యంగా, సక్రమంగా విధులు నిర్వర్తించేలా శిక్షణ ఇవ్వాలన్నారు. ఎన్నికల నిర్వహణ విజయవంతం కావడంలో సిబ్బంది శిక్షణ కార్యక్రమాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసి ఎస్.రామసుందర్ రెడ్డి మాస్టర్ ట్రైనీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

రూ.1.20 లక్షల నగదు సీజ్, ట్రెజరీలో జమ

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని పవర గ్రామంలో పంచాయతీ కార్యాలయం సమీపంలో ఎన్నికల ఫ్లైయింగ్ స్కాట్ అధికారి కె.సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన వాహన తనిఖీల్లో రూ.1.20 లక్షల నగదును సీజ్ చేశారు. పిఠాపురం మండలం ఎఫ్.కే పాలెం గ్రామానికి చెందిన రెడ్డి గంగరాజు వాహనంలో ఈ నగదు లభించింది. ఈ నగదుకు సంబంధించి ఆయన వద్ద సరైన పత్రాలు లేకపోవన్నారు. దీంతో ఆ నగదును సీజ్ చేసి కాకినాడ ట్రెజరీకి జమ చేసినట్లు సంజయ్‌కుమార్ తెలిపారు.


నియామక పత్రాలను అందుకుంటున్న అభ్యర్థులు

జాబ్ మేళాలో 47 మంది ఎంపిక

ప్రజాశక్తి - యానాం

స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటీఐలో సోమవారం నిర్వహించిన జాబ్ మేళాలో 47 మంది ఎంపికైనట్లు ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ సిహెచ్.కృష్ణసుధాకర్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఐటిఐ ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ప్లంబింగ్, వైర్ మెన్, డ్రాఫ్ట్ మెన్ సివిల్, అలాగే ఇంటర్ పాస్ అలాగే ఫెయిల్ అయిన అభ్యర్థులు మొత్తం 59 మంది పాల్గొనగా అందులో 47 మంది ఎంపికయ్యారని తెలిపారు. వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందించినట్లు వెల్లడించారు. ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులు డి కాంతారావు, రాజ్ కుమార్‌లు ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు. ఉద్యోగం పొందిన వారికి మూడు నెలల శిక్షణతోపాటు 18 వేల రూపాయలు జీతం ఉంటుందన్నారు. ఆంధ్ర, తెలంగాణ ఎల్ అండ్ టి కంపెనీ సైట్లలో ఉద్యోగాలు కల్పిస్తారని తెలిపారు.


ఇఫ్తార్ విందులో నమాజ్ చేస్తున్న ఎంఎల్‌ఎ అశోక్

ముస్లిములకు ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - యానాం

యానాం ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సోమవారం ముస్లింలకు ఇఫ్తార్ విందును ఇచ్చారు. సోమవారం స్థానిక చారిత్రక జామియా మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకుని చేస్తున్న ఉపవాస దీక్షల్లో నియమనిబంధనలతో ఉపవాసదీక్షల్లో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలతో పాటు ముస్లిం సంఘ సభ్యులు ప్రెసిడెంట్ ఎస్‌కెఎమ్. జిలానీ, వైస్ ప్రెసిడెంట్ ఖరీమ్, జనరల్ సెక్రటరీ గౌస్ మొహిద్దిన్, ఎస్ఎమ్.తాజుద్దీన్, ఫిరోజ్ మహమ్మద్ బిస్మిల్లా పాల్గొన్నారు.

ఘనంగా జాతర మహోత్సవం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట గ్రామ దేవత నూకాలమ్మ జాతర మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈనెల 5వ తేదీ నుంచి నూకాలమ్మ జాగారాలు జరుగుతున్నాయి. సోమవారం అమావాస్య పురస్కరించుకుని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తరలి వచ్చిన భక్తులకు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మజ్జిగ, మంచి నీరు ఉచితంగా పంపిణీ చేశారు. ఆలయ అర్చకులు గొంతు కుర్తి పవన్‌కుమార్ ఆధ్వర్యంలో అర్చక బృందం ప్రత్యేక కుంకుమార్చనలు చేశారు. ఆలయం వద్ద చేసిన ఏర్పాట్లును కమిటీ ప్రతినిధులు యార్లగడ్డ శ్రీనివాస్, వల్లూరి బుల్లయ్య, పెనుమర్తి పెద్ద అబ్బుశేఖర్, గోలి రాంబాబు, నేటి చక్రధర్‌రావు, తలుపుల అంజన్నకుమార్ పర్యవేక్షించారు.

నేటి నుంచి భీమేశ్వరాలయంలో వసంత నవరాత్రులు

ప్రజాశక్తి - సామర్లకోట

భీమేశ్వరస్వామి ఆలయంలో క్రోధి నామ సంవత్సర చైత్రశుద్ధ పాడ్యమి ఉగాది పురస్కరించుకుని బాలా త్రిపుర సుందరికి నేటి నుంచి 17 వరకూ వసంత నవరాత్రి మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి భళ్ళ నీలకంఠం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉగాది మహా పర్వదిన పురస్కరించుకునీ ఉదయం విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనము, కలశ స్థాపన, పంచాంగ శ్రవణముతో వసంత నవరాత్రి కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని చెప్పారు. ప్రతిరోజు ఉదయం స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకములు, నవావరనార్చన త్రిశతి ఖడ్గమాల, లలిత అష్టోత్తర సహస్రనామాలు, కుంకుమార్చనలు నిర్వహించనున్నారు.

వైసిపిలో ప్రకంపనలు ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

టిడిపి, బిజెపి, జనసేన కూటమితో వైసిపిలో ప్రకంపనలు ప్రారంభం అయ్యాయని ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సోమవారం స్థానిక సుధా కాలనీలోని క్యాంపు కార్యాలయంలో జనసేన ఇన్‌ఛార్జ్ తుమ్మల రామస్వామి, బిజెపి ఇన్‌ఛార్జ్ విత్తనాల వెంకటరమణలతో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమంపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన చినరాజప్ప మాట్లాడుతూ టిడిపి, బిజెపి, జనసేన కూటమితో రాష్ట్రంలోని వైసిపిలో ప్రకంపనలు మొదలయ్యాయన్నారు. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సంపద సృష్టించడం, పెరిగిన ఆదాయంతో ప్రజా సంక్షేమం నిర్వహించడం సాధ్యమవుతుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చినరాజప్ప

సమతుల్య ఆహారం ఎంతో అవసరం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

వయసు పెరిగే కొద్దీ మహిళలకు అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే అవకా శం ఉన్నందున సమతుల్య ఆహారం తీసుకోవాలని ఫార్మసిస్ట్ శ్రీవాణి సూచించారు. సోమవా రం బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మగవా రితో పోలిస్తే మహిళలకు ప్రత్యేకంగా కొన్ని విటమిన్లు అవసరమని అన్నారు .ఎము కలు, దంతాలు ఆరోగ్యంగా ఉండడానికి విటమిన్ ఏ అవసరమని తెలిపారు. పాలు, గుడ్లు, పాలకూర, క్యారెట్, బొప్పాయి వంటి వాటిని అధికంగా తీసుకోవా లన్నారు. కీళ అరుగుదల, కీళ్ల నొప్పులను అధిగమించడానికి కొద్దిసేపు ఎండలో కూర్చోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సుబ్బారావు, అడబాల రత్న ప్రసాద్, రాఘవరావు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న శ్రీవాణి

'వారేవ్వా జతగాళ్లు' చిత్రానికి అవార్డు

ప్రజాశక్తి - సామర్లకోట

'వారెవ్వా జత గాళ్లు' చిత్రానికి స్పెషల్ జ్యూరీ అవార్డు రావడం సంతోషంగా ఉందని చిత్రం డైరెక్టర్ సలాది సత్య, హీరో పిట్టా కృష్ణ అన్నారు. సామర్లకోట మండలానికి చెంది న ఈ చిత్రం డైరెక్టర్, హీరోలు సోమవారం స్థానిక మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. విజయవాడ హ్యాపీ రిసార్ట్స్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఫిలిం చాంబార్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన ఉగాది సినిమా పురస్కార అవార్డ్స్‌లో తమ చిత్రానికి స్పెషల్ జూరీ అవార్డును సీనియర్ నిర్మాత ఎ.ఎం.రత్నం, క్యారెక్టర్ ఆర్టిస్ట్ అజయ్ గౌస్, బలగం డైరెక్టర్ వేణు, ఫిలిం ఛాంబర్ పెద్దలు అంబటి మధుమోహన్ కృష్ణ, మోహన్ గౌడ్ తదితరుల ఈ అవార్డును అందుకున్నట్లు తెలిపారు. స్థానిక నటి నటులతో నిర్మించిన 'వారెవ్వా జత గాళ్ళు' చిత్రానికి పనిచేసిన నటీ నటులు, టెక్నీషియన్స్, అసిస్టెంట్ డైరెక్టర్‌లు, నిర్మాతలు గరగ వీరబాబు, బండారు నాగబాబు, దొడ్డి వీర ప్రభాకర్‌ల కష్టానికి ప్రతిఫలం దక్కింద న్నారు. మా మొదటి సినిమా థియేటర్ వరకు రావడం, 8 రోజులు థియేటర్లో ప్రదర్శించబడటం గొప్ప విజయంగా భావిస్తున్నామన్నారు. ఈ ప్రోత్సాహక అవార్డు రావడం వల్ల భవిష్యత్తులో స్థానికంగా టాలెంట్ ఉన్న మరింత మంది నూతన కళాకారులను వెండితెరకు పరిచయం చేయాలనే మా లక్ష్యం నెరవేరడానికి ఒక మానసిక ధైర్యాన్ని ఈ అవార్డు ఇచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు.


జ్యూరీ అవార్డును అందుకుంటున్న చిత్రబృందం

వాలంటీర్ రాజీనామా


రాజీనామా లేఖను అందిస్తున్న వాలంటీర్

ప్రజాశక్తి - కరప

మండలంలోని వేలంగి గ్రామ సచివాలయం - 1 పరిధిలో వాలంటీర్‌గా పనిచేస్తున్న మూషిణి రామసురేష్ వాలంటీర్ పోస్టుకు రాజీనామా చేశాడు. సోమవారం తన రాజీనామా లేఖను పంచాయతీ కార్యదర్శి పబ్బినీడి శ్రీనివాస్‌కు అందజేశాడు. ఈ సందర్భంగా వాలంటీర్ మాట్లాడుతూ తమకు ప్రజలకు సేవ చేసే అవకాశం ఇచ్చిన వైసిపి విజయానికి కృషి చేసేందుకే రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు.

పలుచోట్ల వైసిపి అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని వెలగదుర్రు, తాడిపర్రు గ్రామాల్లో సోమవారం వైసిపి అసెంబ్లీ, ఎంపీ అభ్యర్థులు జివిఎస్.నాయుడు, గూడూరి శ్రీనివాస్ సోమవారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ జగన్‌తోనే సంక్షేమ పాలన సాధ్యమన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోమారు వైసిపికి అధికారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలగదుర్రు సర్పంచ్ సాగి పద్మావతి, మహేష్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా

ప్రజాశక్తి - సీతానగరం

ఇనుగంటివారి పేట గ్రామంలో జరిగిన ఇఫ్తార్ విందులో రాజానగరం ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రంజాన్ ప్రార్థనలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. అనంతరం ముస్లిములకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యం శ్రీరామచంద్రమూర్తి, వైస్ ఎంపిపి సత్యం మదన్మోహన్‌బాబు, షేక్ ఇబ్రహీం, షేక్ కరీం, మండల కో కన్వీనర్ కరుటూరి హరిబాబు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులకు అడ్డగా కాకినాడ

ప్రజాశక్తి - కాకినాడ

వైసిపి పాలనలో కాకినాడ నగ రాన్ని అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిం దని టిడిపి కాకినాడ అర్బన్ నియోజకవర్గ అభ్యర్థి వనమాడి కొండబాబు విమర్శంచారు. సోమవారం స్థానిక 34 వ డివిజన్ బ్యాంక్ పేటలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైసిపి పాలన వైఫల్యా లను వివరించారు. గంజాయి, మాదకద్రవ్యాలతో యువత జీవితాన్ని నాశనం చేసిందని దుయ్యబట్టారు. ఇటువంటి దుర్మార్గపు ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని కోరారు. ఎన్నికల అనంతరం ఏర్పాటు అయ్యే కూటమి ప్రభుత్వ పాలనలో అమలు చేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి ఎన్నికల గుర్తు సైకిల్‌పైనా, ఎంపి అభ్యర్థి గుర్తు గాజు గ్లాసు గుర్తుపైనా ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, నాయకులు పొంగా బుజ్జి, బంగారు సత్యనారాయణ, బోను శ్రీను, ఆలీషా, నక్కా సూరిబాబు పాల్గొన్నారు.


ప్రచారంలో యువతతో మాట్లాడుతున్న టిడిపి అభ్యర్థి కొండబాబు

గుడ్డు ధరలు ఢమాల్

- రిటైల్ ధర ఒకటి రూ.5
- నెలలో రూ.1 తగ్గుదల
- చక్రం తిప్పుతున్న దళారులు
- గిట్టుబాటు ధర లేక రైతుల అవస్థలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఒక వైపు ప్రభుత్వ సహకారం లేక, మరో వైపు దళారులు చక్రం తిప్పడంతో కోడి గుడ్ల రైతులు నష్టాల బాట పడుతున్నారు. గత నెలలో రైతు ధర రూ.5 కాగా ఈ నెలలో రూ.4.15కు చేరింది. రిటైల్ ధర రూ.6 నుంచి రూ.5 చొప్పన విక్రయాలు జరుగుతున్నాయి. కోళ్ల ఫారాలు అద్దెకు తీసుకోవడంతో మొదలై కోడి పిల్లల కొనుగోలు, మేత, విద్యుత్ తదితర ఖర్చులకు రూ.లక్షలు పెట్టుబడి పెట్టినా ఆదాయం లభించడం లేదనే ఆవేదన అత్యధిక మందిలో వ్యక్తమవుతోంది. దళారీ వ్యవస్థకు అడ్డు లేకపోవడంతో ఆరుగాలం కష్టం చేసిన రైతులకు కనీస గిట్టుబాటు ధర లభించడం లేదు. కానీ గుడ్లు కొనుగోలు చేసి బహిరంగ మార్కెట్‌కు ఎగుమతులు చేసే దళారులు మాత్రం ఆఫీసుల్లో కూర్చొని లాభాలు గడిస్తున్నారు. గుడ్లు లోడింగ్ అయిన తరువాత నాలుగు రోజులకు వాళ్ల ఇష్టం వచ్చిన ధర నిర్ణయిస్తే దానికి రైతులు కట్టుబడి ఉండాల్సిందే. కనీసం మిగులు సంగతి ఎలా ఉన్నా గిట్టుబాటు ధర కూడా రాని సందర్భాలను రైతులు ఎదుర్కొంటున్నారు. గుడ్లు కొనుగోలు చేయడంలో ప్రధానంగా ట్రేడర్స్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పౌల్ట్రీలలో ఉత్పత్తి అయిన గుడ్లను ట్రేడర్స్ కొనుగోలు చేయాలి. కొనుగోలు చేసిన గుడ్లకు మాత్రం కనీసం ధర మాత్రం చెప్పరు. రైతుల వద్ద గుడ్డు కొన్నప్పుడు కనీస ధర విషయం మాట్లాడిన దాఖలాలు ఉండవు. నాలుగు రోజుల తర్వాత ట్రేడర్ వద్ద ఇంత అని చెబితే దాన్ని మహాప్రసాదంలా స్వీకరించాలే తప్ప ప్రశ్నించే పరిస్థితులు లేవు.

ఉమ్మడి జిల్లాలో 40 వేల మందికి ఉపాధి

పౌల్ట్రీ పరిశ్రమ ద్వారా ఉమ్మడి జిల్లాలో 40 వేల మందికి ఉపాధి లభిస్తోంది. సుమారు 300కు పైగా పౌల్ట్రీలు ఉన్నట్లు అంచనా. ప్రస్తుతం గుడ్డు ధర 4.15 పైసలు ఉండగా కమీషన్లు పోను రైతుకు 4.06 పైసలు మాత్రమే అందుతోంది. కనీసం రైతులకు రూ.5.00 ధర లభిస్తే గిట్టుబాటు అవుతుందని రైతులు చెబుతున్నారు. గుడ్ల అమ్మకాలకు ప్రత్యేంగా ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని కొన్నేళ్లుగా రైతులు కోరుతున్నారు. కొన్ని పంటలకు పత్తి, పొగాకు, పసుపులకు బోర్డులు ఏర్పాటు మాదిరిగానే, పౌల్ట్రీ పరిశ్రమకు ధరల నియంత్రణ కోసం ఏర్పాటు చేయాలి. దీనివల్ల రైతులకు వినియోగదారులకు మేలు జరుగుతుంది. ప్రభత్వమే రైతుల నుంచి కొనుగోలు చేసి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కోడిగుడ్లు తక్కువ ధరకు ప్రజలకు అందజేసే అవకాశాలను పరిశీలించాలని కోరుతున్నారు. ఫలితంగా దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట వేసి రైతులకు, ప్రజలకు ఊరట కల్పించే అవకాశాలు ఉన్నాయి.



చక్రం తిప్పుతున్న దళారులు

గుడ్ల ఎగుమతుల్లో కొన్నేళ్లుగా దళారులు చక్రం తిప్పుతున్నారు. స్థానికంగా ఉన్న ట్రేడర్స్. ఇతర రాష్ట్రాల్లో ఉన్న ట్రేడర్స్‌లు లాబీయింగ్ చేయడం ద్వారా ట్రేడర్స్‌కు లాభాలు, రైతులకు నష్టాలు అనే విధంగా మారిపోయిందని రైతులు చెబుతున్నారు. ఏమైనా మాట్లాడితే మళ్లీ ట్రేడర్ గుడ్లు కొనుగోలు విషయంలో ఇబ్బందులు పెడతారనే ఆందోళన రైతుల్లో ఉండటమే కారణం. దళారీ వ్యవస్థ వల్ల ఇటు పౌల్ట్రీ రైతులు కాని, అటు వినియోగదారులకు ఏమాత్రం ఉపయోగం లేదు. గుడ్డు ధరలతో సంబంధం లేకుండా మార్కెట్‌లో వినియోగదారుడు ఒక్కొక్కటీ రూ.ఐదుకు విక్రయిస్తున్నారు. ఈ దుస్థితిని అధిగమించేందుకు ప్రభుత్వం బోర్డు ఏర్పాటు చేయలని రైతులు కోరుతున్నారు.



క్షతగాత్రులను పరామర్శించిన రమణారావు

క్షతగాత్రులకు రమణారావు పరామర్శ

ప్రజాశక్తి-అమలాపురం, ఉప్పలగుప్తం

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని సోమవారం వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు పరామర్శించారు. చల్లపల్లికి చెందిన కె.సుహాసిని, కూనవరానికి చెందిన ఎన్.లోవ కుమారి, చల్లపల్లికి చెందిన కాగిత దుర్గారత్నం, బుంగా నరసాయమ్మ, జొన్నాడ ధనలక్ష్మి, కూనవరానికి చెందిన బడుగు రాజేశ్వరిని పరామర్శించి ధైర్యం చెప్పారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి - గోపాలపురం

దేవరపల్లి, గోపాలపురం మండలాల పరిధిలో దాడులు నిర్వహించి ముగ్గురిని అరెస్టు చేశామని, మరో ఆరుగురిని బైండోవర్ చేశామని ఎస్ఇబి సిఐ కెవి.స్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవరపల్లి మండలం యర్నగుడెంలో 55 మద్యం సీసాలతో ఒక వ్యక్తిని, గోపాలపురం మండలంలోని జగన్నాథపురం గ్రామంలో 10 మద్యం సీసాలతో ఒకరిని, 35 లీటర్ల నాటు సారాతో గోపవరం గ్రామంలో ఒక వ్యక్తిని అరెస్టు చేసి కేసులు నమోదు చేశామన్నారు. ఆరుగుకు పాత నిందితులను తహశీల్దార్ కోర్టులో హాజరుపర్చి బైండోవర్ చేశామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ పి.సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

8 నుంచి సుబ్బాలమ్మ జాతర ఉత్సవాలు

ప్రజాశక్తి-అమలాపురం

పట్టణంలోని దేవాంగుల వీధి, గోల్డ్ మార్కెట్ రోడ్‌లోనిఅమలాపురం గ్రామదేవత సుబ్బాలమ్మ జాతర ఉత్సవాలు ఈ నెల 8, 9వ తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఆలయ ఇఒ బొక్కా వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తేదీ రాత్రి పెద్ద జాగరం, 9వ తేదీన అమ్మవారి దర్శనంతో పాటు ఉగాది తీర్థం ఈ నెల 16న భారీ అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు ఇఒ తెలిపారు.

కూటమికి ఎంఆర్‌పిఎస్ మద్దతు

ప్రజాశక్తి-అమలాపురం

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి మద్దతు తెలుపుతున్నట్లు ఎంఆర్‌పిఎస్ నాయకుడు లూటుకుర్తి చిన్న మాదిగ తెలిపారు. టిడిపి అమలాపురం నియోజకవర్గం అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు, లోక్‌సభ్ అభ్యర్థి, కోనసీమ ముద్దుబిడ్డ మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి కుమారుడు గంటి హరీష్ మాధుర్‌ను గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఘనంగా అల్లు అర్జున్ పుట్టిన రోజు

ప్రజాశక్తి-అమలాపురం

సినీ నటుడు అల్లు అర్జున్ పుట్టిరోజు వేడుకలు పట్టణ అల్లు అర్జున్ ఫాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వర్రే శేషు ఆధ్వర్యంలో స్థానిక గీతా ఆశ్రమంలో అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు బర్త్ డే కేకు కట్ చేసి అల్లు అర్జున్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు యేడిద శ్రీను, పడాల నానాజీ, కోకా రాంబాబు, వర్రే రవి, వి.చరణ్, శుంగవరపు ప్రసాద్, సాయి రాంబాబు, గుద్దటి మధు, మణికంఠ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో బిసిలకు న్యాయం

ప్రజాశక్తి-అయినవిల్లి రూరల్

టిడిపిలో బిసిలకు న్యాయం జరుగుతోందని పలువురు పార్టీ నాయకులు అన్నారు. నేదునూరులో సోమవారం చిట్టూరు శ్రీనివాస్ ఆధ్వర్యాన జయహో బిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిసిలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇచ్చేలా, అదీ రూ.3 వేలు ఉన్న పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచేలా, ప్రత్యేక రక్షణ చట్టం చేయనున్నట్లు తెలిపారు. ఇంకా అనేకమైన అంశాలు చేర్చి డిక్లరేషన్ విడుదల చేశారన్నారు.



పోటీల్లో ప్రతిభ కనబరిచిన జానకిరామ్

ఆర్చరీలో జానకిరామ్ ప్రతిభ

ప్రజాశక్తి -మామిడికుదురు

పిఠాపురం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఆర్చరీ పోటీల్లో మాకనపాలెంకు చెందిన గెద్దాడ జానికిరామ్ తృతీయ స్థానంతో కాంస్య పతకం సాధించాడు. జొన్నలగడ్డ గోపాలకృష్ణ, కోచ్ చిట్టూరి చంద్రశేఖర్, బొంతు మధుకుమార్, పి.లక్ష్మణ్ తదితరులు అతడిని అభినందించారు.

అరాచక పాలనకు ముగింపు

ప్రజాశక్తి - గోపాలపురం

వైసిపి అరాచక పాలనకు ముగింపు పలకాలని టిడిపి అభ్యర్థి వెంకటరాజు అన్నారు. సోమవారం కరకపాడు, బుచ్చిపాలెం, కొవ్వూరుపాడు, సంజీవపురంలో జనసేన, టిడిపి నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ప్రభుత్వ కళాశాలలో అష్టావధానం

ప్రజాశక్తి-మండపేట

ఉగాది పండుగను పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం అధ్వర్యంలో సోమవారం అష్టావధానం నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టికెవి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ అవధాని డాక్టర్ తాతా సందీప్ శర్మ తన 66వ 'అష్టావధానం'తో సమయోచితమైన చమక్కులతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంచాలకత్వం వహించారు. పృచ్ఛకులుగా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్రలో ఇది తొలి అష్టావధానం అని సమన్వయకర్త, కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఎం.మధుకుమార్ తెలిపారు.

అన్యాక్రాంతమైన స్థలాలను అప్పగించండి

సీతానగరం రూరల్ : రామచంద్రపురం గ్రామంలో దళితవాడలో నాలుగు దళిత కమ్యునిటీ స్థలాలు కబ్జాకు గురయ్యాయని వాటిని అప్పగించాలని దళిత పెద్దలు డిమాండ్ చేస్తున్నారు. 40 ఏళ్ల క్రితం కుల పెద్దలు అప్పగించిన స్థలాలను పెత్తందారులు కబ్జా చేశారన్నారు. మండల సర్వేయర్, మండల రెవెన్యూ అధికారులు, జిల్లా అధికారులు తక్షణమే స్పందించి కబ్జాకు గురైన నాలుగు స్థలాలను తిరిగి అందించాలన్నారు. గ్రామంలో దళితులు శుభకార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు స్థలం లేదన్నారు. అధికారులకు, నాయకులకు తెలియజేసినా సమస్యలపై స్పందించట్లేదన్నారు.

బహిరంగ సభపై దిశానిర్ధేశం

ప్రజాశక్తి - పెరవలి

నియోజకవర్గంలో ఈ నెల 10న జరిగే బహిరంగ సభను జయప్రదం చేసేందుకు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలకు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బూరుగుపల్లి శేషారావు, జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్ దిశానిర్ధేశం చేశారు. మండలంలోని కానూరు మెయిన్ రోడ్‌లో ఉన్న వైనాట్ ఫంక్షన్ హాల్లో సోమవారం నియోజవర్గ టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 10న జరిగే ఎన్నికల ప్రచారంలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, రాజమండ్రి ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురంధేశ్వరి హాజరవుతారన్నారు. ఈ మేరకు బహిరంగ సభ, రోడ్‌షో ఏర్పాట్లపై కేడర్‌కు దిశ నిర్ధేశం చేశారు.

హోరాహోరీగా అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

పలు రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు సోమవారం ఆయా నియోజకవర్గాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాట్రేనికోన టిడిపి ముమ్మిడివరం నియోజకవర్గ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు దొంతుకుర్రు, పల్లంకుర్రు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట గుత్తుల సాయి, చెల్లి అశోక్, నడింపల్లి సుబ్బరాజు, నాగిడి నాగేశ్వరరావు, సర్పంచులు సీతారామరాజు, చెల్లి సురేష్, రంబాల రమేష్, జొన్నాడ రాజారావు, మాదే యోగేశ్వరి, విత్తనాల బుజ్జి, ఇసుకపట్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రామచంద్రపురం ఏరుపల్లిలో వైసిపి అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ ప్రచారం చేపట్టారు.

ఉప్పలగుప్తం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, వైసిపి అమలాపురం అభ్యర్థి పివిపే విశ్వరూప్‌చల్లపల్లి పంచాయతీ జగ్గరాజుపేటలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి మంత్రి విశ్వరూప్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వెంట ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్, సర్పంచుల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, సర్పంచులు కుంచే బుల్లియ్య, యర్రంశెట్టి రామచంద్రరావు, పెయ్యల రాజ్‌కుమార్, జెడ్‌పిటిసి గెడ్డం సంపదరావు, పందిరి శ్రీహరి, వైస్ ఎంపిపి సాదే శ్రీనివాసరావు, ఎంపిటిసిల సమాఖ్య మండల అధ్యక్షుడు పెట్టా అప్పారావు, ఎంపిటిసిలు వంగా గిరిజ కుమారి, కొంకి ఏడుకొండలు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు బద్రి బాబ్జి, పినిపే జయరాజు, వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ మానే శ్రీను, ఓగూరి విజయకుమార్, యనమదల పల్లంరాజు పాల్గొన్నారు.



ఉప్పలగుప్తంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న మంత్రి

దళితులపై దాడికి కెవిపిఎస్ ఖండన

ప్రజాశక్తి - నిడదవోలు

కడియం మండలం కడియపు సావరంలో దళిత యువకులపై పెత్తందారులకు చెందిన కొంత మంది యువకులు చేసిన దాడిని కెవిపిఎస్ తీవ్రంగా ఖండించింది. దాడికి పాల్పడిన నిందితులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు డిమాండ్ చేశారు. దాడులకు నిరసనగా సోమవారం కేవిపిఎస్ ఆధ్వర్యంలో చర్చ్‌పేటలో ధర్నా నిర్వహించారు. రాంబాబు మాట్లాడుతూ జాతరలో పెత్తందారుల యువకులు దళిత యువకులను లక్ష్యంగా చేసుకుని కవ్వింపు చర్యలకు పాల్పడ్డారన్నారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థిపై దాడికి పాల్పడ్డారన్నారు. ఈ దాడిని అడ్డుకున్న దళిత యువకులపై పెత్తందారు యువకులు ఒక్కసారిగా ఇటుక రాళ్లు, గాజు సీసాలతో దాడులకు పాల్పడ్డారన్నారు. దాడులకు గురైన దళితులు చికిత్స కోసం హాస్పటల్‌కి వెళుతుండగా అండగా ఉండాల్సిన పోలీసులు అడ్డగించి పోలీస్ స్టేషన్‌కి తరలించడం దారుణమన్నారు. వైద్యం అందించకుండా గంటల తరబడి పోలీస్‌స్టేషన్‌లోనే నిర్బంధించడం అన్యాయమన్నారు. బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

స్నానం చేస్తూ ప్రమాదవశాత్తూ గోదావరిలో మునిగి యువకుడు మృతి

ప్రజాశక్తి- కడియం

స్నేహితులతో గోదావరిలో స్నానానికి వెళ్లిన యువకుడు ప్రమాదవశాత్తూ మునిగి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు దుళ్ల గ్రామానికి చెందిన బర్నికల అశోక్‌కుమార్(17) స్నేహితులతో కలిసి గోదావరిలో స్నానం చేసేందుకు ఆదివారం ధవళేశ్వరం వెళ్లారు. నదిలో స్నానం చేస్తుండగా ప్రమాద వశాత్తు గోదావరిలో మునిగి మృతి చెందాడు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుమారుని మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర గ్రీనరీ, బ్యూటిఫికేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ సోమవారం ఆసుపత్రికి చేరుకుని పోస్టు మార్టం కార్యక్రమం జరిగేలా చర్యలు చేపట్టారు. మృతుని తల్లిదండ్రులకు ఆర్థిక సాయం అందజేశారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులపై దృష్టి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

వేసవి నేపథ్యంలో పోలింగ్ బూత్‌ల్లో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వసతులను కల్పించడంపై ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత ఆదేశించారు. సాధారణ ఎన్నికలు వేసవి నెలలలో జరగనున్న దృష్టా, ఈ నెలల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నట్లు కేంద్ర, రాష్ట్ర విపత్తుల నివారణ సంస్థ హెచ్చరికల నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాన్నారు. వడగాల్పుల వల్ల ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడం అత్యవసరం అని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్‌లకు ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లకు ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, వికలాంగులు, మహిళలకు, ఎన్నికల సిబ్బంది భద్రత, శ్రేయస్సు దృష్ట్యా ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. వేడిగాలుల ప్రభావాన్ని తగ్గించడానికి అన్ని పోలింగ్ స్టేషన్లలో మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలన్నారు. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద టెంట్లు ఏర్పాట్లు, కుర్చీలతో కూడిన పందిరి వంటి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అవసరమైన చోట ఫ్యాన్లు లేదా మిస్టింగ్ ఫ్యాన్లు వంటి కూలింగ్ పరికరాలను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని పోలింగ్ స్టేషన్లలో తగినంత వెంటిలేషన్ ఉండేలా చూసుకోవాన్నారు.

పలువురు వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని తిరుగుడుమెట్ట గ్రామానికి చెందిన 14 మంది వాలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపిడిఒ రమణకు అందజేశారు. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాలకు చెందిన వాలంటీర్లు గత వారంలోనే రాజీనామాలు చేశారు.

చాగల్లు మండలంలోని చిక్కాల-2 గ్రామ సచివాలయ పరిధిలో ముగ్గురు వాలంటీర్లు రాజీనామా చేశారని ఎంపిడిఒ నాతి బుజ్జి తెలిపారు. ఈ రాజీనామా పత్రాలను సోమవారం సమర్పించారన్నారు.

ఆలోచింపజేసిన 'సంఘం శరణం గచ్ఛామి'

ప్రజాశక్తి - కాకినాడ


నాటకంలో ఓ సన్నివేశం

హైదరాబాద్ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు ప్రదర్శించిన సంఘం శరణం గచ్ఛామి నృత్య రూప నాటకం ప్రేక్షకులను ఆలోచింపజేసింది. సోమవారం సాయంత్రం స్థానిక సూర్యకళామందిరంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన జరిగింది. ముందుగా అంబేడ్కర్ చిత్ర పటానికి అయితాబత్తుల రామేశ్వరరావు, డాక్టర్ చెలికాని స్టాలిన్, జి.బేబిరాణి, డాక్టర్ గోపినాథ్, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర వర్మ అధ్యక్షత వహించారు. పలివెల వీరబాబు స్వాగతం పలుకగా మలక వెంకట రమణ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా కూర్మయ్య రాసిన అంబేడ్కర్ ఆలోచనలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేడ్కర్ అందరివాడని కొనియాడారు. ఆయన రచనలు నేటితరం అధ్యయనం చేయాలన్నారు. భారత దేశంలో సమసమాజం నిర్మించాలంటే ఆర్థిక అసమానతలు, సామాజిక వివక్ష కూడా రూపుమాపాలని చేశారు. అందుకోసం భారత రాజ్యాంగాన్ని చిత్తశుద్ధిగా అమలు చేయాల్సి ఉందన్నారు. నేడు రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ సమయంలో రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడమే అంబేడ్కర్‌కు నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, యుటిఎఫ్, జెవివి, కెవిపిఎస్, ఎస్‌ఎఫ్‌ఐ, ఐద్వా, డివైఎఫ్‌ఐ తదితర ప్రజా సంఘాల నాయకులు కె.సత్తిరాజు, టి.అన్నారామ్, వివిరమణ, సిహెచ్‌వి.రమణ, ఎంజి.సూరిబాబు, పి.దుర్గాప్రసాద్, సంజయ్, దేవి, పావని, కె.నాగజ్యోతి, కెఎంఎంఆర్.ప్రసాద్, జిఎస్ వర్మ, డివివి సత్యనారాయణ, జోగా అప్పారావు, జవహర్ అలీ, జి.సత్యమూర్తి, కాశి బాలయ్య, అయినాపురపు సూర్యనారాయణ, నరాల శివ, తాళ్ళూరి రాజు, ఎన్.పెద్దిరాజు, బొజ్జా అశోక్ పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు జరిగేలా చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో అన్ని పంచాయితీలతోపాటు, అన్ని ఆవాసాలలో ఉపాధి పనులు జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ జె.నివాస్ ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్‌రెడ్డి వెలగపూడి రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి కలెక్టర్ జె.నివాస్ వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, పనిదినాలు, తాగునీటి సరఫరా, వేసవిలో విద్యుత్ సరఫరా, తదితర ఇతర ప్రాధాన్యత అంశాలపై జిల్లాల కలెక్టర్లతో సీఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనులలో పురోగతి కనబరచాలన్నారు. ప్రధానంగా జిల్లాలో అన్ని పంచాయితీలతో పాటు, అన్ని ఆవాసాలలో ఉపాధి పనులు జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి కూలీల దినసరి వేతనం రూ.272 నుంచి రూ.300 పెరిగిన నేపథ్యంలో అధికారులు ఉపాధి కూలీల సంఖ్య, పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉపాధి కూలీలు వడదెబ్బ గురికాకుండా పని సమయం ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు ఉండేలా చూడాలన్నారు. పని చేసే ప్రాంతంలో తాగునీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో తాగునీరు సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. అదేవిధంగా వేసవి దృష్ట్యా విద్యుత్ సమస్యలు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఒ డాక్టర్ డి.తిప్పే నాయక్, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, డిపిఒ కె.భారతి సౌజన్య, ఎపిఇపిడిసిఎల్ ఇఇ జి.ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఇ ఎం.శ్రీనివాసు, కాకినాడ నగర పాలక సంస్థ ఎస్‌ఇ పి.సత్యకుమారి, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ జె నివాస్, అధికారులు

ఎన్నికల విధుల్లో మినహాయింపు కోసం వినతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వికలాంగులు, గర్భిణులు, బాలింతలు, తీవ్ర అనారోగ్యానికి గురైన వారికి, వైద్య చికిత్సలు పొందుతున్నవారికి, ఆరు నెలల్లో రిటైర్ అయ్యేవారికి, స్టడీ లీవ్‌లో ఉన్న ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల్లో మినహాయింపు ఇవ్వాలని ఫ్యాప్టో ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలతకు వినతిపత్రం అందించారు. కలెక్టర్ స్పందిస్తూ ఎన్నికల విధులకు సంబంధించి ఉద్యోగుల కొరత ఉందన్నారు. ప్రత్యేకమైన మెడికల్ కారణాలు ఉన్నవారికి మాత్రం మినహాయింపు ఇస్తామన్నారు. సంబంధిత వివరాలను అందించాలన్నారు. మెడికల్ బోర్డు ఏర్పాటు చేస్తామని, వారి సిఫార్సు ఆధారంగా మినహాయింపులు ఇస్తామని తెలియజేశారు. వినతిపత్రం అందించిన వారిలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్, ఎస్‌టియు ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, ఎపిటిఎఫ్ 257 నాయకులు డి.దుర్గారావు, ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు ఎన్.రవిబాబు, కెవిఎస్.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ మాధవీలతకు వినతిపత్రం అందిస్తున్న ఫ్యాప్టో నాయకులు

స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన జెసి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

బొమ్మూరులోని న్యాక్ భవనంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను జెసి తేజ్ భరత్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 12, 13 తేదీల్లో ర్యాండమైజేషన్ తదుపరి తాత్కాలిక స్ట్రాంగ్‌కు ఇవిఎంలు, బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వివి ప్యాట్‌లను తీసుకొస్తామన్నారు. ఈలోగా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఈ స్ట్రాంగ్ రూమ్ సిబ్బందికి పోల్ డే ముందు రోజున ఇవిఎంలను రిసెప్షన్ సెంటర్ ద్వారా ఆయా పోలింగు కేంద్రాలకు తరలించడంపై సూచనలు ఇచ్చారు. స్ట్రాంగ్ రూమ్ సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఆయనవ ఎంట రూరల్ తహశీల్దార్ వైకెవి.అప్పరావు, డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.


సిబ్బందికి సూచనలు చేస్తున్న జెసి తేజ్‌భరత్

15 నుంచి చైతన్య రథంపై నెహ్రూ ప్రచారం

ప్రజాశక్తి-గోకవరం

ఈ నెల 15 నుంచి గోకవరం మండలంలోని 11రోజుల పాటు చైతన్య రథంపై జ్యోతుల నెహ్రూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నారు. సోమవారం కృష్ణునిపాలెం గోపీకృష్ణ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మూడు పార్టీల విస్తృత స్థాయి సమావేశంలో జ్యోతుల నెహ్రూ పాల్గొని మాట్లాడారు. 11 రోజులపాటు జరిగే ప్రచారాన్ని జయప్రదం చేయాలని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలను కోరారు. రానున్న 30 రోజులు ఎంతో కీలకమన్నారు. మూడు పార్టీల సమన్వయంతో సమిష్టిగా పనిచేసి తనను గెలిపించాలని కోరారు. ఈనెల 10న మండలంలో బిసి సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. తాను గెలిస్తే నియోజకవర్గంలో తాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించి చరిత్రలో నిలిచిపోయే పనులు చేపడతానని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.